అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





నేతలకు జెడ్పీ చైర్మన్ కుసుమ ఘన స్వాగతం

ములుగు : జిల్లాలోని ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యూనేస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ సందర్శన నిమిత్తం ఎమ్మెల్సీ కల్వకుంట కవిత రావడంతో ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివారం పార్టీ శ్రేణులతో, ప్రజాప్రతినిధులతో కలిసి ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ. జగదీశ్వర్, పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు.

ములుగు జిల్లా అభివృద్ధికి కేసీఆర్ పెద్ద పీట

ఎమ్మెల్సీ, జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నరని ఎమ్మెల్సీ,జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.తెలంగాణ జాగతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్ర ఇంచార్జ్ జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్, ప్రపంచ ప్రఖ్యాత గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప సందర్శనకు వెళ్తూ మార్గమధ్యలో ములుగు సమీపంలోని గట్టమ్మ దేవాలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అనంతరం రామప్పకు బయలుదేరారు.జాకారం సమీపంలోని గట్టమ్మ వద్దకు చేరుకున్న జాగృతి అధ్యక్షురాలు కవితకి, మంత్రి సత్యవతి రాథోడ్ కి, స్థానిక జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్‌కి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు నాగూర్ల వెంకన్న, ఏరువా సతీష్‌రెడ్డికి, కె వాసుదేవ రెడ్డిలను, వీరమల్ల ప్రకాష్, జిల్లాకీ చెందిన జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జాగృతి నాయకులు,జిల్లా అధికారులు పూలబోకే అందించి,డోలు వాయిద్యాలతో సాంప్రదాయ ప్రకారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత రామప్పదేవాల యంలో ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించా రు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రామప్ప దేవాలయం అబివృద్ధి కోసం కేసీఆర్, ఎంతో ఆరాటపడుతున్నారన్నారు. సీఎంకేసీఆర్, అడగకుండానే ములుగు వాసులకు జిల్లా ప్రకటించారన్నారు. ముఖ్యంగా ఆదివాసీల కోసమే జిల్లా ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే గిరిజన యూనివర్సిటీకి కోసం 334 ఎకరాల భూ కేటాయింపు జరిగిందన్నారు, సమీకృత కలెక్టరేట్ కోసం 50 ఎకరాల స్థలం కూడా కేటాయించాం అన్నారు. జిల్లా వాసులకు కొంగు బంగారంగా మెడికల్ కళాశాల ఉంటుందన్నారు.ఆసియాలో అతిపెద్ద గిరిజన మహా జాతర సమ్మక్క సారాలమ్మలు కొలువు తీరడం ములుగు జిల్లాకు గర్వకారణం అన్నారు. మేడారం జాతరకు జాతీయ హెూదాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.1800 కోట్ల రూపాయలతో సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం జరిగిందన్నారు. గోదావరి పరివాహక కోత ప్రాంతాల్లో కరకట్టల నిర్మాణానికి 130 కోట్ల నిధుల కేటాయింపు జరిగిందని ములుగు జిల్లా ప్రజల ఆరోగ్యం కోసం హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టు ఇక్కడనుండే ప్రారంభించాం అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర శిశు సంక్షేమ, గిరిజన అభివృద్ధి శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్, స్థానిక జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్, టీఎస్ రెడ్కో చైర్మన్ మరియు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఏరువా సతీష్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు వీరమల్ల ప్రకాష్, నాగుర్ల వెంకన్న, భూపాల్ పల్లి శాసన సభ్యులు గండ్ర రమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి, ములుగుజిల్లా జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు ఉప సర్పంచులు జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జాగతి నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల సంక్షేమమే కేంద్రం లక్ష్యం



కేంద్ర సహాయ మంత్రి బీఎల్ శర్మ

నవతెలంగాణ-గోవిందరావుపేట

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని ఈశాన్య ప్రాంత అభివద్ధి శాఖ సహాయ మంత్రి బిఎల్ శర్మ అన్నారు. మండలంలోని పసర గ్రామంలో పీఎస్ఆర్ గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ లోక్ సభ ప్రవాస్ యోజన కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారుల సమ్మేళన కార్యక్రమం బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ఈశాన్య ప్రాంత అభివృద్ధి సహకార శాఖ సహాయ మంత్రి బి ఎల్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చినాక బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టిన జరుగుతుందని అన్నారు,కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు కాకుండా ఈ కేసీఆర్ ప్రభుత్వం అడ్డుపడుతుందన్నారు. కరోనా వచ్చిన సమయంలో లాక్ డౌన్ ప్రకటించి ఆ సమయంలో ప్రజలందరికీ మాస్కులు సానిటైజేషన్ వ్యాక్సిన్ తయారు చేయడం ఇవన్నీ సమకూర్చుకొని ప్రజలకు వ్యాక్సినేషన్ ఇచ్చి ప్రజల ప్రాణాలను కాపాడారనీ అన్నారు. ప్రజల ప్రాణమే ముఖ్య ఉద్దేశంగా ఉచిత రేషనును గత కొన్ని నెలల ఇవ్వడం జరుగుతుంది.

పిఎం కిసాన్ యోజన కింద ప్రతి సంవత్సరం ఒక్కో లబ్దిదారునికి రూ.6వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందని మహిళలు ఇబ్బంది పడకూడదని గరీబ్ వాళ్లకి ఉచిత గ్యాస్ సిలిండర్ లను పంపిణీ చేయడం జరిగింది. జీరో అకౌంటు దేశంలోని 40 కోట్ల జీరో అకౌంట్లను తెరిపించడం జరిగినది. ఏ లబ్దిదారుడైన డైరెక్ట్ గా వారి వారి అకౌంట్లోనే డబ్బులు పడడానికి అనుకూలంగా ప్రధానమంత్రి అవకాశం కల్పించారు. ఆయుష్మాన్ భారత్ దేశవ్యాప్తంగా అమలు చేయడం జరిగింది. ఫసల్ బీమా యోజన ను పంట నష్టపోయిన రైతులకు ఇప్పించడం జరుగుతుంది అయి తే రాష్ట్ర ప్రభుత్వం దీనికి విరుద్ధంగా పనిచేస్తుందని డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్నట్లయితే ట్రబుల్ అవుతుందని ప్రతి ఒక్క కేంద్రం యొక్క పథకాలన్నీ రాష్ట్ర పథకాలతో బాగా అభివద్ధి చెందుతుందని వారన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఏనుగు రాకేష్ రెడ్డి, హుస్సేన్ నాయక్ రాజు నాయక్, తాటి కృష్ణ, జిల్లా ఇన్చార్జి ప్రభాకర్ రెడ్డి ములుగు జిల్లా కన్వీనర్ అసెంబ్లీ కన్వీనర్ బలరాం, కృష్ణవేణి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల కృష్ణ, నగరపు రమేష్,, కొత్త సురేందర్, జినుకల కృష్ణకర్, మహబూబాద్ అసెంబ్లీ కో కన్వీనర్ టి.దేవేందర్‌రావు, కర్ర సాంబశివారెడ్డి, చౌగాని స్వప్న, గోవిందరావుపేట మండల అధ్యక్షులు మద్దినేని తేజరాజు, మెరుగు సత్యనారాయణ, అంత్ రెడ్డి రమాదేవి సత్యనారాయణ రెడ్డి, ఎద్దునురి రమేష్, రామచందర్, చలసాని ప్రవీణ్ ,బూరుగుల చంద్రమౌళి, కంచర్ల చంద్రశేఖర్ ,పశువుల బాబు రావు, బర్ల సంజీవరెడ్డి, యార్లగడ్డ నాగేశ్వరరావు, మెకానిక్ చంటి, తండా శ్రీనివాస్, మద్దినేని శ్రీనివాస్, బైరి మహిపాల్ రెడ్డి, రాజు రేసు హుస్సేన్ అజ్మీర లలిత, భానోత్ కవిత, తదితరులు పాల్గొన్నారు. అనంతరం చల్వాయి నుండి 20 మంది, గోవిందరావుపేట నుండి 10మంది కార్య కర్తలను పార్టీలో కండువ కప్పు ఆహ్వానించడం జరిగింది.

క్రీడాభివృద్ధికి కృషి చేస్తా

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-కాజీపేట

నూతనంగా ఎస్డిఎఫ్ఐ లో భారత సాధించిన కుంగ్ ఫు క్రీడాభివద్ధికి కషి చేస్తానని ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని రైల్వే కమ్యూనిటీ హాల్లో కుంగ్ ఫు డూ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కుంపు డు అధ్యక్షతన రెండు రోజులపాటు సాగిన రెఫరీ సెమినార్ ముగింపు కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వినయ్ భాస్కర్ హాజరై పోటీలకు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన మాస్టర్ చేసిన డిమాండ్ స్టేషన్ విన్యాసాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మార్షల్ ఆర్ట్స్ అభివద్ధికి ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలు బాలికలపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించేందుకు ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. మార్షల్ ఆర్ట్స్ శిక్షణతో క్రమశిక్షణ, విశ్వాసం పెరుగుతుందన్నారు. సెమినార్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న మాస్టర్లకు అభినందనలు తెలిపారు. అనంతరం పలువురి మాస్టర్ లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మాస్టర్ డికంటెశ్వర్, మాస్టర్లు కిషోర్, కొలిపక కుమార్ స్వామి, సతీష్, సారయ్య, శ్యాం కుమార్, కష్ణ, రామకష్ణ, పాపారావు, విశ్వ, సోనీ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

317 జీవోపై ఎందుకంత రచ్చ !

నవతెలంగాణ-వరంగల్


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావము అనంతరం కొత్త జిల్లాల ఏర్పాటు జిల్లాల్లో ఉద్యోగులు నిరుద్యో గులకు సంబంధించినటువంటి జీవో ల పై గత కొద్ది కాలం నుండి చర్చ జరుగుతున్నప్పటికీ ముఖ్యంగా స్థానికతకు పెద్ద పీట వేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీవో ఉద్యోగుల్లో కొందరికి అసంతప్తిని కలిగించింది.స్పౌజ్ కేటగిరిలో ఉన్న వారు తక్కువ శాతం తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొన్న ఎక్కువ శాతం.ఈ 317 జీవో వల్ల స్పౌజ్ కేటగిరిలో కూడా లాభంగా జరిగిందని అనుకుంటున్న వారు లేకపోలేదు 317 జీవో అనుసరించి ఉద్యోగులు ఆప్షన్ ఫార్మ్ ఇచ్చిన తర్వాతనే సీనియార్టీ ర్యాంక్ ఆధారంగా వివిధ జిల్లాలకు కేటాయించబడడం జరిగింది తద్వారా వారు.ప్రస్తుతం 317 జీవో ప్రకారమే.విధులు నిర్వహిస్తున్నారు.నూటికి 80% మంది ఉద్యోగులు ఈ జీవో వల్ల లాభ పడ్డ వారేఉన్నారని ఎక్కువ శాతం ఈ జీవో ఉపయోగకారిగా ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పుతున్న ఈ జీవో పట్ల కొంతమంది ఉద్యోగులు ముఖ్యంగా ఉపాధ్యయులు తమ నిరసన గళం వినిపించినప్పటికీ ప్రభుత్వం ఈ జీవో అమలుపైనే దష్టి సారించింది కారణాలు ఏవైనా ఒకే చోట భార్యాభర్తలు ఎక్కువ శాతం ఆటంకం లేకుండానే ఉద్యోగులు 317 జీవో ప్రకారం తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారు. నేటి కాలంలో ఉద్యోగం వచ్చుడు ఒక ఎత్తు అయితే విధి నిర్వహణ కూడా తమకు అనుకూలమైన చోటే నిర్దిష్టంగా ఉండాలన్న ఉద్యోగుల ఆలోచనలో కొంత సడలింపు చేసుకుంటే ఈ జీవో రాబోవు కాలంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది అని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

మల్టీ జోనల్ వ్యవస్థ తో లాభం ఎక్కువేనా....

జీవో లో మల్టీ జోనల్ పోస్టింగ్ తీసుకురావడం జరిగింది దీని ప్రకారం నాన్ లోకల్ వారికి అతితక్కువ తక్కువశాతం ఉద్యోగాలే వస్తాయి 90 శాతం తెలంగాణ ప్రాంత ప్రజలకే ఉద్యోగాలు కల్పించబడతాయి అని అంటున్నారు. జిల్లా వారి ఉద్యోగ పోస్టులకు కూడా జిల్లాలోని స్థానికులకే నూటికి 90శాతం ఉపాధి అవకాశాలు ఇవ్వబడతాయి ఇలాంటి జీవో గతంలో ఎన్నడూ లేనప్పటికీ దీనిపై భిన్న వాదనలు తెలియజేసిన రాజకీయ పార్టీలు తర్వాత క్రమంలో స్తబ్దంగా ఉండిపోయాయి. 317 జీవో లేకుంటే ఉద్యోగులు చాల వరకు పట్టణ పరిసర ప్రాంతాల్లోనే కోరుకుంటే మరి మారుమూల ప్రాంతాల్లో ఖాళీలు మిగిలిపోయి మార్మూల ప్రాంతాల్లో ఉద్యోగస్తులు లేకపోగా పట్టణ పరిసర ప్రాంతాల్లో నిరుద్యోగత పెరుగుతుంది అనే భావన వివిధ వర్గాలలో లేకపోలేదు సీనియార్టీ ప్రకారం ఉద్యోగస్తలు ఆప్షన్ ఇచ్చి జిల్లాలు విభజించిన తరువాత జిల్లా లకు పంచిన ఉద్యోగాలను జిల్లాల వారీగా సీనియార్టీ ఆధారంగా ఉద్యోగులకు రావడం జరిగిన ,ఒక జిల్లా ఐదు జిల్లాలుగా విడిపోయిన సందర్భంలో గతంలో కలిసి ఉన్న జిల్లాలో ఉద్యోగులు విడిపోయి సీనియార్టీ ప్రకారం కోరుకున్న ప్రాంతాలకు వెళ్లిపోయి ఉద్యోగాలు చేస్తున్నారు.

ఉద్యోగం చేస్తూన్న భార్యాభర్తలలో జూనియర్ సీనియర్ అయినప్పుడు వారు అనుకున్న జిల్లాకే కేటాయించబడకపోవడంతో కొంతమందికి కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొంతమంది గురించి మొత్తం ఈవోనే తప్పు పట్టడం ఎంతవరకు సమంజసమని అనుకుంటున్న వారు లేకపోలేదు.

పరిష్కారానికి ఉద్యోగ సంఘాలు కృషి ఎక్కువే

ప్రభుత్వంతో ఉపాధ్యాయ సంఘాలు సామరస్యం గా ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి కషి చేయడానికి వీలు కల్పించే విధంగా ఉంటున్న ఎక్కువ శాతం లాభం కలిగినటువంటి 317 జీవోను పూర్తిగా సరైనది కాదని ఉద్యోగస్తులలో లేనిపోని అపోహలు కొంతమంది కల్పించకుండా వాస్తవాలు తెలుసుకునే విధంగా ఉంటే బాగుంటుందని అనుకొనే వారు లేకపోలేదు ప్రస్తుతం చాలాకాలం తర్వాత ప్రభుత్వం వైపు నుండి ఉపాధ్యాయ ప్రమోషన్లు బదిలీలు అనే అంశం తెరమీదకి వచ్చిన క్రమంలో ఇలాంటి చర్చలుకు తావిచ్చి ప్రమోషన్లు కొరకై నిరీక్షిస్తున్న వేలమంది ఉద్యోగుల్లో బదిలీలు ప్రమోషన్లు అవుతాయా లేదా అనే ఉత్కంఠతను కలిగించే విధంగా కొంతమంది లేనిపోని అపోహలు కల్పిస్తున్నారని గుసగుసలు ఆడుకుంటున్నారు

ప్రమోషన్ బదిలీలకు ఎదురు చూపులు..

చాలా ఏండ్లుగా చాలామంది ఉపాధ్యాయలు . ప్రమోషన్ రాక రిటైర్మెంట్ అవుతున్న సందర్భంలో ము కనీసం ఈసారైనా తమకు ప్రమోషన్ దక్కు తుందని బదిలీలు జరుగుతాయని ఆశిస్తున్న ఉపాధ్యాయులు వస్తున్న ఊహాగానాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వాస్తవాలు ఏమైనా 317 జీవో ప్రకారం ఉద్యోగస్తులందరూ స్వయంగా తమకు తామే ఆప్షన్స్ ఇచ్చి అంగీకార పత్రాన్ని సమర్పించి విధులు నిర్వహిస్తున్న తరుణంలో మళ్లీ 317 జీవో ఇపుడు తెరపైకి రావడం చర్చ అంశంగా మారింది ఏదైనప్పటికీ ప్రభుత్వం ఉద్యోగ సంఘాలు సమన్వయంతో సమస్య పరిష్కారానికి కషి చేస్తూ ప్రస్తుతం ఉద్యోగస్తులకు బదిలీలు ప్రమోషన్ లలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా సజావుగా ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించిన వెంటనే అందుకు అనుగుణంగా నిష్పక్షపాతంగా అర్హత కలిగిన ఉపాధ్యాయుల అందరికి ప్రమోషన్లు బదిలీలు జరిగేటట్టు సహకరించి ఎన్నో ఏళ్లుగా బదిలీలలు, ప్రమోషన్ల కొరకుఎదురుచూస్తున్న వారికి ఉద్యోగ సంఘాలు భాసటగా నిలబడతా యని కోరుకుందాం.

కంటి వెలుగుపై సమస్యలను సవరించుకోవాలి

వైద్య సిబ్బందితో సమీక్షలో జిల్లా కలెక్టర్ గోపి



నవతెలంగాణ-మట్టెవాడ

రెండు రోజులుగా కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను సమన్వయ పరుచుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి వైద్య అధికారులకు సూచించారు. కంటి వెలుగుపై జిల్లా వైద్య అధికారులతో జూమ్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కంటి వెలుగు శిబిరాన్ని ఉదయం 9 గంటలకు ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్రమపద్ధతిలో కంటి పరీక్షలను నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా కంటే అందాలు అందించాలని సూచించారు. ఏరోజుకు ఆ రోజు వివరాలను అంతర్జాలంలో క్రమబద్ధీకరించాలని అన్నారు.

అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కాజీపేట వెంకటరమణ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంని ప్రతిరోజు సమయానుకూలత పాటించి సాయంత్రం సమీక్షించుకోవాలని గ్రామాలలో పట్టణాలలో ప్రజల రద్దీ రీత్యా ఆహ్వాన పత్రం ఇచ్చి నిర్దేశించిన తేదీన కంటి వెలుగు ప్రోగ్రాంలు విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు గ్రామ సర్పంచులు కౌన్సిలర్లు స్వచ్ఛంద సంస్థలు మొదలగు వారి తోటి కలిసి ప్రజలకు కంటి వెలుగు సేవలు అందించాలని జిల్లా వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కంటి వెలుగు అధికారి డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రాం అధికారులు స్పెషల్ ఆఫీసర్లు వైద్యాధికారులు సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంఘాలు ఐక్య ఉద్యమాలు చేపట్టాలి

ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రజాసంఘాలు ఎదుర్కొంటున్న ప్రజాసమస్యల పరిష్కారానికై ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు ఏం చుక్కయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ప్రజా సంఘాల సమావేశం ఆదివారం బొల్లం సాంబరాజు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కార్మికులు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200రోజులు పనిదినాలు కల్పించి రోజు వారి కూలీని 600 రూపాయలు ఇవ్వాల ని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేసి వారికి క్రాప్ లోన్లు వెంటనే ఇవ్వాలని చెరువు పురుగు మందులకు సబ్సిడీ పెంచాలన్నారు. గొర్రెల మేకల పెంపకం దారులకు గొర్ల పంపిణీ కి బదులు గొల్ల కురుమల అకౌంట్లో నగదు బదిలీ చేయాలన్నారు. చనిపోయిన గొర్లకు ఇన్సూరెన్స్ ఇవ్వాలని,గొర్ల కాపర్లు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలను ప్రభుత్వం చెల్లించాలన్నారు. గొర్ల మేత కోసం ప్రభుత్వ బంజరు భూములను కేటాయించాలని ఆరోపించారు. దళితులకు దళిత బంధువు అందరికీ వారికి దళిత బంధువు ఇవ్వకుండా ఎగనామం పెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఇల్లు లేని ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేతివత్తులకు ప్రభుత్వం బీసీ లోన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ లింగయ్య మాట్లాడుతూ వివిధ ప్రజా సంఘాలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,వారి సమస్యల పరిష్కారంకోసం ప్రభుత్వం కషి చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాల ఐక్యమై,సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాల నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, నాయకులు సాంబరాజు, రమేష్, సమ్మయ్య, మోడం రాజేశ్వరి, ప్రమీల,వల్లపు రమేష్, రాజేందర్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ15 ఎన్నుకున్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ధర్మసాగర్ నూతన కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్‌గా చిలుక రాఘవులు, కో కన్వీన ర్లుగాసాంబరాజు, రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

గ్రామీణాభివృద్ధి శాఖ కాంటాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రం ఇచ్చిన ఉద్యోగులు



నవతెలంగాణ-గణపురం

గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆదివారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఉపాధి హామీ ఉద్యోగుల కార్యదర్శి శ్రావణ్ కుమార్ వినతిత్రం అందించారు. గణపేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ కవితకు ఉపాధి హామీ ఉద్యోగులు ఆమె వద్దకు వెళ్లి మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సర్ఫ్ ఉద్యోగుల మాదిరిగా టైం స్కేల్ ఇవ్వాలని పేర్కొన్నారు. శాసనసభలో కాంటాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తానని ప్రకటన చేశారన్నారు. సర్ఫ్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇస్తున్న మాదిరిగా ఇతరత్రా బెనిఫిట్స్ తమకు కూడా ఇవ్వాలన్నారు.

ముగ్గురు వ్యక్తులపై భూ ఆక్రమణ కేసు..

ముగ్గురిలో ఒకరు కార్పొరేటర్



నవతెలంగాణ-కాజీపేట

భూ కబ్జాదారులపై వరంగల్ కమిషనరేట్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు.శుక్రవారం రాత్రి అధికార పార్టీ కార్పొరేటర్ పై హన్మకొండ పోలీసులు కేసు నమోదు చేయగా,తాజాగా శనివారం రాత్రి మడికొండ పో లీసులు కాంగ్రెస్ కార్పొరేటర్ తో పాటు మరొక ఇద్దరు వ్య క్తులపై కేసు నమోదు చేశారు.పార్టీలకు అతీతంగా భూ అక్ర మణలకు పాల్పడుతున్న భూ కబ్జాదారుల భరతం పట్టె ప్రయత్నాలు చేస్తున్నారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధి లోని కాజీపేట శివారు సోమిడి ప్రాంతంలోని తాళ్ల పద్మా వతి ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా ఐదు గుంటల భూమిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ తో పాటు మరొక ఇద్దరు కన్నేశారు. నగేష్ కు చెందిన భూమిని ఆక్రమించేందుకై పునాది నిర్మాణం చేపట్టారు.బాధితుడు నగేష్ ఫిర్యాదు మేరకు మడికొండ పోలీసులు రెవెన్యూ రికార్డులు పరిశీలించడంతో పాటు స్థానికంగా విచారణ జరిపి శనివారం 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, బూర విద్యాసాగర్, దోమ రాజేందర్ రెడ్డి లపైరాత్రి కేసు నమోదు చేసిన్నట్టు మడికొండ ఇన్స్పెక్టర్ వేణు తెలిపారు.

చిరుతను పోలివున్న శునకం

రూ.లక్ష ఇస్తామన్నా ఒప్పుకోని యజమాని

నవతెలంగాణ-మల్హర్ రావు/పలిమేల

ఈ ఫొటోలో చిరుత పోలికలతో కనిపిస్తున్న కుక్క ఖరీదు అక్షరాల రూ.లక్ష పలుకుతున్న శునకాన్ని పెంచుతున్న యజమాని మాత్రం డబ్బులు ఎన్ని ఇచ్చిన ఇవ్వమని చెబుతున్న సంఘటన పలిమేల మండలం దమ్మూరు గ్రామంలోని బూరుగుడెంలో నెలకొంది.గ్రామానికి చెందిన మట్టే రాంబాబు గిరిజన (కోయ) మహిళ గత నాలుగైదు సంవత్సరాల నుంచి కంటికి రెప్పలా పెంచుతుంది.ఇటీవల ఆ శునకం రెండు పిల్లలకు జన్మనివ్వగా ఒక కుక్క పిల్లను గుర్తుతెలియని వారు ఎత్తుకెళ్లగా, మరో కుక్క పిల్లకు రూ.20 వేలకు పైగానే పలుకుతున్నట్లుగా కుక్క యజమాని చెప్పారు. ఇదే గ్రామంలో చిన్న పిల్లను తెచ్చి పెంచుతున్న నేపథ్యంలో చిరుత ఆకారం వచ్చిందని, ఈ కుక్కను చూడడానికి నిత్యం ప్రక్క గ్రామాల నుంచి ప్రజలు తరలివస్తున్నట్లుగా పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే నవ తెలంగాణ కెమెరాకు చిక్కుకుంది.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





విలువలతో కూడిన విద్యతోనే సమాజంలో మార్పు

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాంనర్సింహచారి



నవతెలంగాణ-హసన్‌పర్తి

విలువలతో కూడిన విద్యా విధానంతోనే సమాజంలో మార్పు సాధ్యమని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సముద్రాల రాంనర్సింహచారి అన్నారు. మండల కేంద్రంలోని డీఎస్‌కే గార్డెన్‌లో ఆదివారం 2000-01 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యా విధానంలో నూతన ఒరవడిని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరంఉందన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యా విధానంలో వస్తున్న మార్పులతో విలువలతో కూడిన విద్య అందక ఎంతో మంది విద్యార్థులు తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని వాపోయారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యావిషయంలో వారి ప్రవర్తనలో వస్తున్న మార్పులను గమనిస్తూ సన్మార్గంలో నడిపించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు అప్పటి విద్యా విధానం, విద్యార్థులకు గురువుల పట్ల ఉన్న విధేయతలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మహదేవ రెడ్డి, నర్సయ్య, నరేందర్‌రెడ్డి, కోదండపాని, రత్నాకర్, గంగాదర్, సమ్మయ్య, రహీం, రాజారెడ్డి, కుమారస్వామి, శంకరాచారి, ఎల్లగౌడ్, వసంతవాణి, హేమలత, దేవికా, దేవి, శ్రీదేవితో పాటు 2000-2001 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం గ్రామీణ వైద్యులను గుర్తించాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

అనుభవం కలిగిన గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు ఊటుకూరు చక్రపాణి తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు చక్రపాణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం అనుభవం కలిగిన గ్రామీణ వైద్యులను గుర్తించి గతంలో మాదిరిగానే ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి గుర్తింపు ఇవ్వడంతోపాటు ప్రభుత్వపరంగా ప్రజాసేవలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 108 వైద్య సేవలో సైతం అర్హత కలిగిన సీనియర్ గ్రామీణ వైద్యులకు అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజు, కమిటీ సభ్యులు రమేష్, ప్రకాష్, శ్రీనివాస్, చాంద్ పాషా, రాజేందర్, నాగభూషణ్, నన్నే సాహెబ్, దామోదర్, ఇతర గ్రామాల గ్రామీణ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్లో నిర్వహించిన ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరం ద్వారా ఎముకలకు సంబంధిం చిన జబ్బులను గుర్తించి రోగు లకు వైద్య సలహాలు ఇవ్వడం జరిగిందని ట్రామా మరియు రోబోటిక్ మోకీలు, తొంటి మార్పిడి శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ కొమురవెల్లి రాకేష్ అన్నారు.శ్రీకర హాస్పిటల్స్ హైదరాబాద్‌వారి సౌజన్యంతో ఆయన అధ్వర్యం లో వరంగల్ జిల్లా రామన్నపేట లోని ఆర్యవైశ్య సత్రంలో ఆదివారం ఉచిత ఆర్థో పెడిక్ వైద్య శిబిరం ఉదయం 10 నుండి 5 గంటల వరకు నిర్వహించారు. ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరానికి సుమారుగా 200 పైచిలుకు రోగులు విచ్చేసి ఎముకలకు సంబంధించిన వైద్య సేవలను ఉచితంగా పొందారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వరంగల్ నగరం పుట్టిన తాను ఎక్కడి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో తాను పనిచేస్తున్న ఆస్పటల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సత్రం సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ద్వారా ఎముకలకు సంబంధించిన జబ్బును గుర్తించి అవసరం ఉన్న వారికి బోన్ మినరల్ డెన్సిటీ (బిఎండి) పరీక్షలు ఉచితంగా చేసి తగు సూచనలు చేయడం తో పాటు ఔషధాలను అంద చేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కొమరవెల్లి రామచందర్, ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు గోరంటల యాదగిరి, గౌరవ సభ్యులు బ్రహ్మదేవర సోమలింగం, శ్రీకర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రలోభపెట్టి పార్టీలోకి తీసుకునే సంస్కృతి లేదు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సర్వాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీకి ఎవరినీ బలవంత పెట్టి చేరికలు చేసుకునే సంస్కృతి లేదని అధికార పార్టీ చేస్తున్న ఆరోపణలు సరికాదని సర్వాపూర్ గ్రామ ఉపసర్పంచ్ దండు సురేష్ అన్నారు. ఈ సందర్భంగా వత్శ్రీ మాట్లాడుతూ వార్డు సభ్యులు వారి ఇష్టపూర్తిగా వచ్చి వెళ్లిన వారే తప్ప, ఎవరినీ బలవంత పెట్టలేదన్నారు. బలవంత పెట్టే అవసరం కూడా బిజెపి పార్టీకి లేదని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం నిధుల తోనే అభివద్ధి జరుగుతుందని గ్రామస్తులు బిజెపి పార్టీ లోకి వస్తున్నారని అన్నారు.

వడ్డేపల్లి వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ఫాతిమా నగర్ నందు గల వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ 2023-24 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ సభ్యు లను ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. వాకర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించి ఎన్నికల అధికారులు జి రవీందర్ రెడ్డి, పట్టాభి, రాజేందర్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించగా అధ్యక్షులుగా రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ, శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి రాజేశ్వర్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కైలాస్ చంద్ర అగర్వాల్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. నూతన కమిటీ సభ్యులను అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఇసంపెల్లి బాబు



నవతెలంగాణ-మట్టెవాడ

విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఈనెల 26న నిర్వహిస్తున్న మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు అన్నారు. తెలంగాణ రైతు సంఘం కార్యాలయం తమ్మెర భవన్లో రైతు సంఘం నాయకులు వీరబోయి శంకరయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రెండుసార్లు అధికారం చేపట్టిన కేంద్రంలోని బిజెపి రైతులను మోసం చేస్తూనే ఉందన్నారు. మూడు వ్యవసాయ రైతు నల్ల చట్టాలను తీసుకురావడం దాన్ని వ్యతిరేకిస్తూ వ్యాప్తంగా భూమి సరిహద్దుల్లో రైతులు పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేసిన క్రమంలో డిసెంబర్ 2021 మోడీ దిగివచ్చి నల్లచట్టాలను రద్దు చేస్తూ రైతులకు రాత పూర్వకంగా హామీలు ఇవ్వడం జరిగిందని యిచ్చిన హామీలను నేటికిఅమలు చేయకపోవడం బిజెపి ప్రభుత్వం మోసపూరితనాన్ని మరోసారి తేట తెల్లం చేసినట్ల య్యిందని అన్నారు.

స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతు నిర్ణయించే చట్టంచేయాలనీ, విమోచన చట్టం విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని 9 డిసెంబర్ 25న కూరగా కేంద్ర ప్రభుత్వం రైతుసంఘం నాయకులతో చర్చల తర్వాతనే బిల్లును ప్రవేశపెడతామని హామీ ఇచ్చి అందుకు భిన్నంగా బిల్లును ప్రవేశపెట్టి సెలెక్ట్ కమిటీకి బిల్లును పంపించి రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి బిల్లు ఆమోదానికి దొడ్డిదారిన ప్రయత్నాలు చేస్తున్నారని విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రధానమైన డిమాండ్‌తో ఈనెల 26న మోటార్ సైకిల్ ర్యాలీని చేపట్టడం జరుగుతుందని దానిని ప్రతి ఒక్క రైతు ఉద్యమంలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల మురళి, వీరగోని నాగభూషణం,సారంపల్లిశీను, తదితరులు పాల్గొన్నారు.

స్పౌజ్ బాధితుల అరెస్టు శోచనీయం

నవతెలంగాణ-కాజీపేట



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఉపాధ్యాయుల దంపతులను ఓకే జిల్లాలో ఉద్యోగం చేసేలా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీలను అమలుచేయా లని కోరుతు డైరెక్టర్‌ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఎదుట శాంతియుతంగా మౌనదీక్ష చేపట్టిన స్పౌజ్ బాధితులను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీటీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి అన్నారు. కాజీపేట సోమిడిలో ఆదివారం ఆయన మాట్లాడుతూ సీఎం హామీని నెరవేర్చేలా ప్రభుత్వానికి తగిన నివేదికలను ఇవ్వకుండా విద్యాశాఖ ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.మహిళా ఉపాధ్యాయులు తమ తమ పిల్లలతో చేపట్టిన మౌన దీక్షపై పోలీసులు దారుణంగా వ్యవహరించరని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 19 జిల్లాలలో స్పౌజ్ బదిలీలు చేపట్టి 13 జిల్లాలో స్పౌజ్ బదిలీలను బ్లాక్ చేయడం సరికాదని, స్పౌజ్ లను బ్లాక్ చేయడంతో ఏడాది నుంచి వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి చాలా మంది మహిళా ఉపాధ్యాయులు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని, తీవ్ర ఒత్తిడికి గురై ప్రయాణంలో రోడ్డు ప్రమాదాలకు గురై మతి చెందిన సంఘటనలు చోటు చేసుకుంటున్నా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడం విచారకరమన్నారు.

స్పౌజ్ బాధితులు శాంతియుతంగా విన్నపాలు చేస్తు.. మౌనదీక్ష చేపట్టారే కానీ రౌడీల్లాగా వ్యవహరించలేదన్నారు. మహిళలు, పిల్లలని చూడకుండా పోలీసులు బలవంతంగా ఈడ్చికెళ్ళి వాహనాల్లో పోలీస్ స్టేషన్లకు తరలించిన తీరు దారుణమన్నారు. ఉపాధ్యాయ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన టీచర్లను రౌడీలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీదేవసేన వ్యాఖ్యలు చేయడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని,సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చి ఉపాధ్యాయుల ఇబ్బందులు తొలగించాలని, స్పౌజ్ బదిలీలను పూర్తి చేసిన తర్వాతనే బదిలీలు, పదోన్నతులు చేపట్టే విధంగా సీఎం కేసిఆర్ దష్టికి ఉపాధ్యాయ సంఘాలు తీసుకురావాలని కోరారు.

మహాత్మగాంధీ ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ అన్నపూర్ణ వెల్ఫేర్ సొసైటీ హనుమకొండ వారి ఆధ్వర్యంలో గార్లపాటి సంతోష్ కుమార్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి విగ్రహదాత సిద్ధి రవీందర్, విశిష్ట అతిథులుగా దొడ్డమోహన్ రావు, ఐత వెంకటేశ్వర్లు, పబ్బపతి నాగభూషణం, అతిధులుగా అచ్చ సుదర్శనం ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు మచ్చ అనసూర్య రవీందర్, జెడ్పిటిసి కోడెపాక సుమలత పాప్ కరుణాకర్, ఎంపీటీసీ నందికొండ సుగుణ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ గార్లపాటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, జాతిపిత అని అన్నారు. ఇంతటి మహానుభావుని విగ్రహావిష్కరణ చేయడం మాకు, మా సొసైటీ కి చాలా గర్వ కారణం అని అన్నారు. అన్నపూర్ణ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు దొడ్డ మోహన్‌రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమమును ముందుండి నడిపించిన గొప్ప అహింసవాదని అన్నారు. సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలో మహాత్మా గాంధీ విగ్రహం ఇచ్చిన దాతకు, అన్నపూర్ణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు కతజ్ఞతలు తెలియజేశారు. మండల పరిషత్ అధ్యక్షులు మచ్చ అనసూయరవీందర్ మాట్లాడుతూ ఇంతగొప్ప మహానుభావుని విగ్రహం మామండలంలో ఏర్పాటు చేయడం మాకు గర్వంగా ఉందన్నారు. జడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్ మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమం చేపట్టిన శ్రీ అన్నపూర్ణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ మా పాఠశాలకు మహాత్మా గాంధీ విగ్రహంకావాలని అడిగినవెంటనే స్పందించి మా పాఠశాలలో విగ్రహావిష్కరణ చేసిన గార్లపాటి సంతోష్‌కుమార్‌కి విగ్రహ దాత సిద్ధి రవీందర్‌కి అన్నపూర్ణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులందరికీ హదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండలం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నంది కొండ గణపతి అన్నపూర్ణ సొసైటీ సభ్యులు గౌరిశెట్టి శ్రీనివాస్, ఎర్రంశ్రీనివాస్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, బాబురావు, ఎస్ఎంసి చైర్మన్ అమ్మ హారిక,విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నడికూడ

పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో స్థానిక ఎంపీటీసీ నిధుల నుండి 9లక్షలు, జడ్పీటీసీ నిధుల నుండి 4లక్షలు మొత్తం 13లక్షల వ్యయంతో నూతన సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకి శంకుస్థాపన చేసిన ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పీటీసీ కోడెపాక సుమలత కరుణాకర్‌లు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జయపాల్ రెడ్డి, భీముడి నాగిరెడ్డి, పాడి ప్రతాప్ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు తిప్పర్తి సాంబశివ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొల్లారం అనిల్‌కుమార్, ఉపసర్పంచ్ పర్యవేణి అశోక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శీలం దేవేందర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు భద్రయ్య, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కట్ల ప్రభాకర్ రెడ్డి,



గ్రామ యూత్ అధ్యక్షులు కొమ్ముల మహిపాల్, వార్డ్ సభ్యులు మమతమహిపాల్ రెడ్డి,ముస్కె దేవేందర్, బొల్లారం సంధ్యారాణి, జక్కుల పూలరఘుపతి, ముదిరాజ్ సంఘం చైర్మన్ బండి కుమార్, డైరెక్టర్ బండి చంద్రమౌళి పాల్గొన్నారు.

క్రీడాకారుడి కుటుంబానికి పలువురి పరామర్శ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రానికి చెందిన క్రీడాకారుడు వెలిశోజు బ్రహ్మచారి తల్లి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. మృతి విషయం తెలిసిన టెన్నీస్ వాలీబాల్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహం, సాంబయ్య, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ఆత్మచైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్‌తో పాటు పలువురు క్రీడాకారులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట ఆర్ఎస్సై అంజయ్య, ఎస్సై జన్ను ఆరోగ్యం, క్రీడాకారులు బయ్య సదానందం, మాటేటి కుమారస్వామి, పొన్నోజు రాజుకుమార్, తదితరులున్నారు.

మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన ,శిలగాని రమేష్ మమత దంపతుల కుమార్తె శిలగాని హాసిని పదవ తరగతి చదువుతుండగా మ్యాస్, ఎంత చదివినా రాణించలేక పోతున్నాను అని ,మనస్థాపం చెంది తల్లి దండ్రులు లేని సమయం లో శనివారం మధ్యాహ్నం ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ,ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, హాసిని మతదేహానికి,నివాళులర్పించి సానుభూతి వ్యక్తం చేశారు. సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. అనంతరం ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గూడెల్లి శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించగా, వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంలో సర్పంచ్ సాంబమూర్తి ,సీనియర్ నాయకులు తంగడ మహేందర్, పిట్టల మహేందర్, గోళ్లే మహేందర్, గుండేటి సతీష్, సమ్మయ్య, ప్రహ్లాద రావు ,మేకల బాబు, రవీందర్ ,భాస్కర్, సాయి కష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన అధ్యక్షుడిగా సదానందం

నవతెలంగాణ-హసన్‌పర్తి



యాదవ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎర్రగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ వేల్పుల సదానందం ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని యాదవ సంఘం కమ్యూనిటి భవనంలో ఆదివారం ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు మారం నరేందర్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులు కందుకూరి సంతోష్‌కుమార్, వేల్పుల రమేష్, గుడికందుల సురేష్‌ల పర్యవేక్షణలో ఎన్నికలు హెూరాహెూరీగా జరిగాయి. ఈఎన్నికల్లో ప్రత్యర్థిపై 24 ఓట్ల మెజారిటీతో వేల్పుల సదానందం విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గొర్రె కిరణ్, ఆకుల ప్రభాకర్ నూతనంగా ఎన్నికైనఅధ్యక్షుడిని శాలువాతోసత్కరించి అభినందించారు.

రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో క్రీడా, చిత్రలేఖనం పోటీలు

నవతెలంగాణ-కాజీపేట



74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలు, కల్చరల్ కాంటెస్టులో భాగంగా ఆదివారం రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్‌లో రైల్వే ఉద్యోగుల పిల్లలకు పెయింటింగ్ క్విజ్ ఎస్సె రైటింగ్ పోటీలు ధారావత్ రఘు అధ్వర్యంలో జరిగయి. క్రికెట్ పోటీలో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వే ఏంప్లాయీస్ సంఘ్ నా యకులు చింతా మురళి, డిఎల్ఎస్ కాజీపేట బ్రాంచ్ సెక్రటరీ మధుసుధన్,ఎల్ఆర్ఎం బ్రాంచ్ వర్కింగ్ చైర్మన్ రాజు, ఆపరేటింగ్ బ్రాంచ్ చైర్మన్ నర్సింగరావులు టిఆర్ఓ టీమ్, కమర్షియల్ టీమ్ సభ్యులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రికెట్ క్రీడను ప్రారంభించారు. సిసిసి టీమ్, ఆపరేటింగ్ టీమ్ ల మధ్య డిటిటిసి కాజీపేట ఇంస్పెక్టర్ సతీష్ కుమార్, రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి గుర్రపు సుధాకర్ రావు, జోసఫ్ కుమార్, కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్ బాలరాజు పాల్గొని క్రికెట్ క్రీడను టాస్ వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోరైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు, సభ్యులు ధరావత్ రఘు, ప్రవీణ్, ప్రశాంత్, మాధవరావు,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ముఖ్యమంత్రి సహాయ నిధిపేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారంకు చెందిన విజయలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసి స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు యాదవ్‌ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ముఖ్య మంత్రి సహాయ నిధిద్వారా రూ. 1లక్ష ఆర్థిక సహాయాన్ని మంజూరి చేయించారు. ఈ సందర్భంగా హన్మకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రజితవెంకటేశ్వర్లు, సిరంగి సునీల్‌కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్, రాయికంటి సురేష్, విక్టర్‌బాబు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు నేతల పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు



శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో ప్రమాదవశాస్తూ కాలికి గాయం అయి స్వగహంలో విశ్రాంతి తీసుకుంటున్న వరంగల్ ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావును ఆదివారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. రాయపర్తి ప్రజా ప్రతినిధులు వారిలో రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, రాయపర్తి ఎంపీటీసీ ఐత రాంచందర్, ఏఎంసి డైరెక్టర్ తకళ్ళపెల్లి రవీందర్ రావు,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ యాదవ్,యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి తదితరులు ఉన్నారు.

ఐనవోలు దేవాలయంలో చైన్ చోరీ

నవతెలంగాణ-ఐనవోలు



శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణంలో దొంగలు హల్ చల్ చేశారు. ఎస్సై వెంకన్న కథనం ప్రకారం శనివారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద యాదాద్రి భువనగిరిజిల్లాలకు చెందిన గండు వసంత అనే మహిళ తన కుటుంబ సభ్యులతో దర్శనానికివచ్చింది. గుర్తుతెలియని దుండగులు మహిళ మెడలో ఉన్న పుస్తెలతాడును లాక్కుని వెళ్లిపోగా ఆ మహిళ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసి ఆలయప్రాంగణంలోని సీసీ కెమెరాలను పరిశీలించి అనుమానితుల ఫోటోలను గుర్తించారు.కేసు దర్యాప్తు చేస్తున్నామని దుండగుల ఆచూకీ దొరికితే ఫోన్ నెంబర్8712685030 కి సమాచారం అందించాలని ఎస్సై వెంకన్న తెలిపారు.

భారీగా తరలివచ్చిన భక్తజనం

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర సందర్భంగా మొదటి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. అందులో భాగంగా పట్నాలు చెల్లించడం, రథసేవ తీసి, పుట్టు వెంట్రుకలు తీసుకొని, ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

జీటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట



తెలంగాణ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆదివారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మర్యాద పూర్వ కంగా కలిసి ఉపాధ్యా యుల బదిలీలు, పదోన్నతులు జరుపుతున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న జిల్లా, మండల పరిషత్ ఉపాధ్యాయులను వారి మాత సంస్థకు రేపాట్రియేట్ చేయాలని, 317 జీవో ప్రకారం అందరిని లోకల్ క్యాడర్‌గా భావించి,నూతన పోస్టులను కోరుకునే అవకాశం కల్పించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్ 2 తో పాటు సమాన హెూదాలో గల ఎంఈఓ, తదితర పదోన్నతులు, హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పదోన్న తులు ఇవ్వాలని వినతి పత్రం అందించారు. అనంతరం జిటిఏ క్యాలెండర్, డైరీ ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ , ప్రధాన కార్యదర్శిమేరోజు బ్రహ్మచారి, గౌరవాధ్యక్షులు విశ్వనాథం గుప్తా, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గంరవి, ఖలీల్ అహ్మద్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఉస్నాబాద్ రమేష్ గౌడ్, జిల్లా బాధ్యులు విజయ భాస్కర్, నర్సింహా,రాజు,సత్యారావు, నర్సింగ్ రావు, రమేష్, బుట్టా శ్రీనివాస్, వెంకట రాములు, ఆంజనేయులు, అనంత రామ్, సలాఉద్దీన్,పాశం కష్ణమూర్తి, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గుజ్జ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి మామిడాల రాజేంద్రం తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాట కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ధర్మసాగర్



మండల పరిధిలో ముప్పారంలో ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిలక రాఘవులు ఆధ్వర్యంలో భూ పోరాట కమిటీ ఎన్నుకోవడంజరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబల స్వరూప, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు హాజరై వారి సమక్షంలో 22 మంది సభ్యులతో భూ పోరాట కమిటీని ఏర్పాటు చేశారు.అధ్యక్షురాలుగా సురిగురి ప్రమీల కార్యదర్శిగా వల్లేపు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు పేదలైన కార్మికులు వేసుకున్న ఋషలకు ప్రభుత్వం పట్టాలిచ్చి గహ నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి పట్టాలు కేటాయించేంతవరకు భూ పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల రవి, అరూరి భాగ్య, మోడెం రాజేశ్వరి, ఉపేంద్ర, లావణ్య, స్వరూప,తిరుమల,రాజేశ్వరి, అనిల్, మానస, వరలక్ష్మి, కమలాకర్, జయరాజు, లక్ష్మణ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ గురుకుల ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్స్ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు అర్హులైన ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందని హనుమకొండ జిల్లా సమన్వయ అధికారిని , తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సిఓఈ మడికొండ బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన పూర్తి వివరాల మేరకు 2022-23 లో రెగ్యులర్ ప్రాతిపదికపై పదవ తరగతి పాస్ అయిన అభ్యర్థులు అర్హులు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు జనవరి నుండి 31 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవలన్నారు. ప్రవేశ పరీక్ష మార్చ్ 5 న ఉదయం 10 నుండి మధ్యాహ్నం1 గంటల వరకు నిర్వహించబడుతుంది. వరంగల్ జిల్లాలో 2 సిఓఈ కళాశాలలు ఉన్నాయి. మడికొండ బాలికల కళాశాల నందు 40 బైపీసీ,40 ఎంపీసీ సీట్లు, వర్ధన్నపేట మడికొండ బాలుర కళాశాలలో 40 బైపిసి ,40ఎంపీసీ సీటు కేటాయించడం జరిగిందన్నారు. విద్యార్థులు వీటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.


ఏఐటీయూసి డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట



ఏఐటీయూసి డైరీ ఆవిష్కరణ కార్యక్ర మాన్ని ఆదివారం హ నుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించగా కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు జక్కు రాజుగౌడ్ హాజరై డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ ,నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్ ,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



నేడు సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు సర్వసభ్య సమావేశం జరగనున్నదని ఎంపీడీవో శ్యాంసుందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సమావేశానికి హాజరవుతారని తెలిపారు. సంబంధిత జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.



భాషా పండితులను అప్‌గ్రేడ్ చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

భాషా పండితులను అప్గ్రేడేషన్ చేయాలని భాషా పండిత జేఏసీ నాయకులు మడిపల్లి రమేష్ కోరారు. ఆదివారం పండిత జేఏసీ తెలంగాణ రాష్ట్రం పిలుపు మేరకు రెండు రోజుల కార్యాచరణలో భాగంగా మహబూబాబాద్ జిల్లా భాషా పండిత జేఏసీ ఆధ్వర్య ఎంపీ మాలోతు కవితను మానుకోట క్యాంప్ కార్యాలయంలో భాషోపాధ్యాయులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. భాషా పండితులకు జరుగుతున్న అన్యాయాన్ని వివ రించి, ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులతో పాటు మాకు (భాషాపండితులకు) కూడా పదోన్నతులు వర్తించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యుపిపి(టిఎస్) అధ్యక్షులు మడిపెల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, ఆర్‌యుపిపి-(టి) అధ్యక్షులు మాడిశెట్టి సూర్య ప్రకాష్, సభ్యులు పద్మావతి, శ్రీనివాస్, మహేశ్వరి, దుర్గయ్య వీరభద్రంలు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ అభియాన్ యాత్రను విజయవంతం చేయాలి

డీసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే ఆదేశానుసారం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా ఫిబ్రవరి 6 నుంచి చేపట్టబోయే ఆత్ సే హాత్ అభియాన్ యాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశానుసారం జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాలు, కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు గ్రామ శాఖల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమములో భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాతో పాటు కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ఇంటింటికి డోర్ స్టిక్కర్స్ అతికించి, కరపత్రాలను పంచాలని ఆయన కోరారు.టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మర్చిపోయిందని ఈ సందర్భంగా ఆయన విమర్శిస్తూనే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీల పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఇంటింటా ప్రచారం చేయాలని కోరారు.

విద్యుత్ ఘాతంతో పాడిగేదె మృతి

నవతెలంగాణ-జఫర్‌గడ్



విద్యుత్ ఘాతంతో పాడిగేదె మృతి చెందిన సంఘటన తమ్మడపల్లి జీ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలంలోని తమ్మడపల్లి జీ గ్రామానికి చెందిన గుజ్జరి స్వరూపకు చెందిన పాడిగేదె విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. మృతి చెందిన పాడి గేదే విలువ సుమారు లక్ష రూపాయలు. పాలు ఇచ్చే (రోజుకు 6లీటర్ల) గేదె వారి వ్యవసాయ క్షేత్రం వద్ద శనివారం సాయంత్రం కట్టేసి వెళ్లి, ఆదివారం ఉదయం వెళ్లి చూసేసరికి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం జరిగింది. ప్రభుత్వం పరంగా సాయం చేసి, ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

పేద కుటుంబానికి జెడ్పీటీసీ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు సూరారం వరకు చేపట్టిన రోడ్డు వెడల్పులో మండల కేంద్రానికి చెందిన కోటేశ్వర్ ఇల్లు గోడ రోడ్డు వెడల్పు తొలగించడంతో పేద కుటుంబానికి కట్టుకోవడానికి స్తోమత లేకపోవడంతో జెడ్పిటిసి ఇల్లెందుల బేబీ శ్రీనివాస్ గోడకు అవసరమయ్యే సిమెంట్ ఇటికలను 6,500 విలువ గల ఇటుకలను ఆదివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య, ఎంపీటీసీ ఇల్లందుల స్రవంతి మొగిలి, గ్రామ శాఖ అధ్యక్షులు కుల్ల రాజు, సింగారపు శ్రీధర్, సాకి లింగస్వమి, బొజ్జు సోమన్న, కాట చందర్, ఉపేందర్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని మాణిక్యపురం గ్రామం బిజెపి బూత్ కమిటీ బండ ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామంలో నాలుగు రోజుల క్రింద మడిపల్లి రుక్కమ్మ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఆదివారంబిజెపి గ్రామశాఖ వారి కుటుంబానికి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బిజెపి గ్రామ శాఖ తరపున 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. బిజెపి సీనియర్ నాయకులు దూసరి విజయ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు బండ ఆంజనేయులు, చౌదర్పల్లిసతీష్, వడగం శ్రీను వారి సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ కన్వీనర్ దూసరి విజయ్ కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సతీష్, మండల కార్యదర్శి శ్రీను, బీజేవైఎం మండల కార్యదర్శి ప్రశాంత్, బిజెపి సీనియర్ నాయకులు వడగం రాజేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కడకంచి కొమురయ్య, ఉపాధ్యక్షులు ఉమాకర్, బిజెపి యువ నాయకుడు తిరుపతిరెడ్డి, బడకే కరుణాకర్, బీజేవైఎం కార్యదర్శి గంగుల వినయ్ బీజేవైఎం నాయకులు కర్ణాకర్, బిజెపి నాయకులు మైల కళ్యాణ్, బిజెపి యువ నాయకుడు అనిల్, చాపల సతీష్, గ్రామ ప్రజలు బడిక మల్లేష్, మరి కుక్కల సామి, రాజారాం, చిరంజీవి తదితరులు పాల్గొనడం జరిగింది.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-జనగామ

విద్యారంగ సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వం అరెస్టులతో ఉద్యమాలను అణచివేస్తామని అనుకోవడం అవివేకమని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయ కులుడిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగాల దివాకర్ రెడ్డిలు విమర్శించారు.ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఛలో ముట్టడి కార్యక్రమం అడ్డుకునేందుకు ఆదివారం తెల్లవారుజామున జిల్లాలో యూఎస్పీసీ భాగస్వామ్య సంఘాల బాధ్యుల ఇళ్లల్లోకి వెళ్లి పోలీసులు ఉపాధ్యాయులను అరెస్టు చేసి జనగామ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా య సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఇప్ప రాంరెడ్డి, వంగాల దివాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ అప్రజాస్వామికంగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్లలో ఉంచడాన్ని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.317 ఉత్తర్వు బాధిత ఉపాధ్యాయులు ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంలో వారి సమస్యలను సావధానంగా విని ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించాల్సిన ప్రభుత్వం అరెస్టులకు పాల్పడడం అన్యాయమన్నారు. బాధిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు సమస్యలను అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించకుండా తాత్సారం చేయడం సరికాదన్నారు. సమస్యల సాధన కోసం ఉద్యమాలు చేయడం ఉపాధ్యాయుల ప్రజాస్వామిక హక్కు అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం 317 బాధిత ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.



మార్కెట్‌లలో దోపీడీ అరికట్టాలి

సీసీఐ ద్వారా కమర్షియల్ పద్ధతిలో క్వింటాలకు రూపాయలు12 వేల మద్దతు ధర చెల్లించాలి - రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందు నాయక్

నవతెలంగాణ-జనగామ



పత్తి మార్కెట్‌లలో దోపిడీని అరికట్టి, సీసీఐ ద్వారా కమర్షియల్‌గా క్వింటాకు 12 వేల రూపాయలు కనీస మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆదివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూక్య చందునాయక్ మాట్లాడుతూ పత్తికి కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ. 6380 మాత్రమే చెల్లిస్తుందన్నారు. కానీ రైతుల వద్ద మధ్య దళారులు మార్కెట్ దోపిడిదారులు సిండికేట్‌గా ఏర్పడి రైతుల వద్ద తీసుకున్నాక పది నుంచి 14 వేల రూపాయలు వరకు అమ్ముకొని రైతులను దోపిడీ చేస్తూ కోట్లు గడిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వమే సిసిఐ ద్వారా కమర్షియల్ పద్ధతిలో పత్తికొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీసం మద్దతు ధర 12 వేల రూపాయల పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ ఏకకాలంలో లక్ష రూపాయలు వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఎరువులు, విత్తనాలు 100 శాతం సబ్సిడీగా కింద ఇవ్వాలని, రైతుల పై ఒత్తిడి తెచ్చి కొనుగోలు చేస్తున్న మధ్య దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపిస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సారయ్య, మంగ బీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామవత్ మీట్యా నాయక్ జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య, ఎడబోయిన రవీందర్ రెడ్డి, పొన్నాల రాజవ్వ, కొత్తపల్లి బాలనర్సయ్య, పనికర రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల వేతన చట్టం కోసం 24న ధర్నాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



భారతదేశవ్యాప్తంగా వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్న 10 కోట్ల మంది వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని కోరుతూ ఈనెల 24న ధర్నాలు నిర్వహించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు (ఏఐపికేఎంఎస్) ముంజంపల్లి వీరన్న అన్నారు. ఆదివారం మహబూబాబాద్‌లోని గుమ్మడూరులో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 60లక్షల మంది ఉన్న వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం లేదని అన్నారు. పెరిగిన ధరల భారంతో వ్యవసాయ కార్మికులు బ్రతకలేక కుటుంబాలతో పట్టణాలకు వలస పోతున్నారని ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బంజరు ధర్మాదాయ దేవాదాయ భూములను భూమి లేని నిరుపేదలకు పంచాలని కోనేరు రంగారావు కమిషన్ సూచనలు అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యలను గాలికి ఉన్న పాలకుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మికుల పెద్ద ఎత్తున హాజరై ఈ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వీరన్న పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం, జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఆలకుంట్ల కొమరయ్య, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల మెరుగుదల పై పోరాడుదాం

ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం

నవతెలంగాణ-బయ్యారం



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల మెరుగుదల పై పోరాడాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం పిలుపు నిచ్చారు. భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని కార్మికుల అడ్డాల పై కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది కార్మికులు ఉండగా వారిలో 12 లక్షల కార్మికులకు మాత్రమే లేబర్ కార్డులు ఉన్నాయని 8 లక్షలకు పైగా కార్మిక వర్గానికి లేబర్ కార్డులు లేక సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. నిర్మాణ రంగ కార్మికులు గ్రామాలలో ఒకరకంగా పట్టణంలో నగరాలలో మరోరకంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాల్లో నిర్మాణ పనులు లేక కార్మికులు పట్టణాలకు వలస వెళ్తున్నారని అన్నారు. ఉండటానికి గూడు లేని స్థితి అద్దె చెల్లించలేని స్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. అడ్డాల పై ఏమాత్రం వసతులు మరుగుదొడ్ల సౌకర్యం మంచినీళ్లు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నాని అన్నారు. కార్మికుల సహజ మరణానికి లక్ష 30 వేల రూపాయల నుండి 5 లక్షల పెంచాలని, ప్రమాద మరణానికి 6 లక్షల నుండి పది లక్షల పెంచాలని, శాశ్విత అంగవైకల్యానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, పెళ్ళికానుక ప్రసూతి సహాయం క్లైమ్‌లను 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని, ప్రతీ కార్మికునికి 60 సంవత్సరాలు తర్వాత 6000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్డులు లేని వారికి కార్మిక శాఖ ద్వారా ప్రత్యేక డ్రైవ్‌తో కార్డులు అందించాలని, చదువుకునే కార్మికుని పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలని, ఇండ్లు లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, శాశ్వత స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, కార్మిక శాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలని, కొత్త లేబర్ కార్డులకు రేషన్ కార్డు నిబంధనలు ఎత్తివేయాలని అన్నారు. ఫిబ్రవరి 1 తేదీన భవన నిర్మాణ కార్మికుల ప్రదర్శనను కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాటి కృష్ణ, కార్యదర్శి రామగిరి నాగరాజు, పొన్నం వినయ్, బుర్ర వెంకటేష్, దీపు,విజయ్, మురళి, వెంకట్ రెడ్డి, చింతల శీను తదితరులు పాల్గొన్నారు.



అన్నదాత స్ఫూర్తి ప్రదాత : తస్లీమా మహ్మద్

యాసంగి వరి నాట్లు వేసిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ-ములుగు

రైతన్న లేనిదే బుక్కెడు బువ్వ కూడా లేదని,మనకు అన్నం పెట్టడం కోసం వాళ్ళ ఆకలిని మరిచిపోయి వ్యవసాయంచేస్తున్న అన్నదాతలు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని ములుగు,భూపాలపల్లిజిల్లాల సబ్‌రిజిస్ట్రార్ తస్లీమామహ్మద్ అన్నారు. ఆదివారం సెలవు రోజు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా యాసంగి వరినాట్లు వేశారు. వెంకటాపూర్ మండలం (రామప్ప) పాలంపేట గ్రామంలో రైతు శ్రీను - స్వప్న దంపతుల వ్యవసాయ పొలంలో కూలీలతో కలిసినాటువేశారు.మధ్యాహ్నం మహిళ కూలీలతో కలిసి అన్నం తిన్నారు.రోజంతా పని చేసినందుకు గాను 250 కూలీగా ఇచ్చారు.మానవాళికి వ్యవసాయమే జీవనాధారమని,వ్యవసాయాన్ని చేయడానికి రైతులు ఎండనక,వానానక వ్యవసాయ పనులుచేస్తూ మనకు అన్నం పెడుతున్నారని,రైతులు ఎక్కడికి వెళ్ళిన వారికి మర్యాద ఇవ్వాలని కోరారు. రైతులకు మేము ఉన్నామనే భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తస్లీమా అన్నారు.అంత పెద్ద ఆఫీసర్ మేడమ్ మాతో కలిసి రోజంతా పని చేయడం మాకు చాలా ఆనందంగా ఉందని మహిళ కూలీలు సంతోషం వెలిబుచ్చారు.

బాల్యమిత్రుల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నర్సింహులపేట

మండల పరిధిలోని బస్తారం తండా కు చెందిన గుగులోత్ రమేష్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. రమేష్‌తో కలిసి పదవ తరగతి చదువుకున్న2005-06 నర్సింహుల పేట జడ్పీ పాఠశాల విద్యార్థులు విషయం తెలుసుకుని 15 వేలు ఆర్థిక సహాయం ఆదివారం భార్యగుగులోత్ వీరమ్మ పిల్లలు చరణ్, తరుణ్‌లకు అందజేశారు. పిల్లల చదువులకు ఈ డబ్బు సహాయ పడితే బాగుంటుందని ఆశించారు. ఆపదలో ఉన్న మిత్రునికి తోడుగా నిలబడుతున్నందుకు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలోపొన్నం శ్రీకాంత్, కొంపెల్లి నరేష్, కొండ్రెడ్డి కర్ణాకర్ రెడ్డి, దోమలు యాదగిరి, ఆనంద్, రమేష్, తిరుపతి, బారి లక్ష్మీనర్సు, నిమ్మల నరేష్, కొండ బత్తిని కిరణ్, వంగ అశోక్, శంకర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



బీరెల్లీలో కొనసాగుతున్న కంటి వెలుగు ప్రోగ్రాం

369 మందికి కంటి పరీక్షలు 76 మందికి అద్దాలు పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు ప్రోగ్రాం మండలంలోని బీరెల్లి గ్రామంలో ముమ్మరంగా కొనసాగుతుంది. ఇప్పటివరకు 369 మంది కంటి జబ్బుల వ్యాధిగ్రస్తులను పరీక్షించారు. 42 మంది దూరదృష్టి, 76 మంది దగ్గర దష్టి కంటి జబ్బుల వారిని పరీక్షించి 76 మందికి ఉచిత కళ్ళజోళ్లను, మందులను అందించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ జయచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు ప్రోగ్రాం పేదలకు వరం లాంటిదని అన్నారు. అన్ని అవయవాల్లో కెల్లా 'నేత్రాలు' ప్రధానమైనవి అని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు ప్రోగ్రాంని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ ఈ కంటి వెలుగు ప్రోగ్రాం 25వ తారీకు వరకు కొనసాగుతుందని, కంటి జబ్బులతో బాధపడే వారందరూ కండ్లను పరీక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, డాక్టర్ ఆస్పియా, కంటి వైద్య నిపుణులు సింధూజ, హెచ్ ఈ ఓ బల్గూరి సమ్మయ్య, డీఈవో స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్లు అనిల్, పుష్ప, చంద్రకళ, కారోబార్ పుల్లయ్య కార్యదర్శి చందులాల్, వర్కర్లు రమా, మంజుల, ఆదిలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలో చాగల్ గ్రామానికి గాండ్ల అభిలాష్ (27) అనారోగ్యంతో మరణించగా, ఆదివారం జిల్లా కబడ్డీ అసోసిషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, మతుని తండ్రి శ్రీనివాస్‌ను ఓదార్చి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాండ్ల సమ్మయ్య, జాబు, శంకరయ్య, సదానందం, చేపూరి ప్రభాకర్. బిఆర్ఎస్ గ్రామశాఖయూత్ అధ్యక్షులు పొన్నరాజేష్, ఎస్ఎంసి చైర్మన్ భాస్కుల సమ్మయ్య, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



పేదలను ఆదుకునే లక్ష్యంతోనే సీఎంఆర్‌ఎఫ్

నవతెలంగాణ-మంగపేట



బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదలను ఆదుకునే లక్ష్యంతోనే సీఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ వంటి ప్రజా సంక్షే మాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపేట (చేరుపల్లి), నర్సాపురం బోరు గ్రామాలలోని పేద ప్రజలకు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ చొరతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. కొత్త పేట(చేరుపల్లి)కి చెందిన ముత్తనేని సమతకు 27 వేలు, ఐలబోయిన కమలకు 30 వేలు, నర్సాపురం బోరు గ్రామానికి చెందిన గాందర్ల రాధిక కు 20 వేల 5 వందల రూపాయల చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో కర్రీ శ్యాంబాబు పీఏసీఎస్ డైరెక్టర్లుఅచ్చ సత్యనారాయణ, నర్ర శ్రీధర్, కొత్తపేట గ్రామ కమిటీ అధ్యక్షులు చిట్టీమల్ల బాలకృష్ణ మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, మూగల రమేష్, రంగాని నరేందర్, బట్ట నర్సింహారావు, దిడ్డి శ్రీనివాస్, సత్యనారాయణ, మండల యూత్ ఉపాధ్యక్షులు సం కోజు ప్రశాంత్, ఎస్సీసెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు దేవెందర్ (దేవ) మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, వీరాస్వామి కోడం నాగేశ్వరావు ,నర్సిమూర్తి, ఏకాంతం ప్రశాంత్ జానపట్ల విష్ణు మూగలరాము పాల్గొన్నారు.

ఆత్మహత్యకు ప్రేరేపించిన పలువురు అరెస్ట్

నవతెలంగాణ-జనగామ

మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన ఇరుగు అరవింద్ నువ్వు ఆ ఆత్మహత్యకు ప్రేరేపించిన పలువురుని జనగాం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గత రెండు నెలల క్రితం వడ్లకొండ గ్రామానికి చెందిన కావేరి అరవిందు ప్రేమించి మోసం చేయడం వల్లనే ఆత్మహత్య చేసుకుందని, దీనికి అరవిందే కారణమని న్యాయం చేయాలని కోరుతూ మృతదేహాన్ని ఇంటి ముందు వేసి ఆందోళన చేశారు. అందుకుగాను మనస్థాపం చెందిన అరవిందు కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యకు యత్నించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అరవిందు మృతికి తన ఇంటి వద్ద ఆందోళన చేయడమేనని మృతుడి తండ్రి ఇరుగు యాకయ్య ఇచ్చిన దరఖాస్తు మేరకు ఆరోజు ఇంటి ముందు ఆందోళన చేసిన మృతురాలు అమ్మాయి బంధువులు కుటుంబ సభ్యులను 10 మందిని పోలీసులు ఆదివారం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కాంగ్రెస్, బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగని వద్దని చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుల గురించి వాడిన పదజాలం సంస్కారహీనంగా ఉందని, ఆయన భాషను ప్రవర్తనను ప్రజలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకొని కాంగ్రెస్ నాయకులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

దశల వారీగా అన్ని కాలనీలకు రోడ్లు

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మున్సిపల్ పరిధిలోని అన్నిశివారు కాలనీలకు దశలవారీగా సిసి రోడ్లు వేయిస్తానని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు భట్టు తండాలో 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు మహబూబాబాద్ శాసన సభ్యులుబిబానోత్ శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, కౌన్సిలర్ హరిసింగ్, నాయిని రంజిత్, నూనవత్ అశోక్, వెంకట్ రెడ్డి, ఉపేంద్రమ్మ రాజు, తోట మల్లయ్య పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

యువత క్రీడల్లో రాణించాలని దేశ సమైక్యతను చాటి చెప్పాలని ఎంఎల్ఏ బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన ఎంపిఎల్ సీజన్ 3 ఫైనల్ క్రికెట్ పోటీలకు హాజరై గెలిచిన విజేతలకు ఆది వారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, యాళ్ల మురళీధర్ రెడ్డి, కౌన్సిలర్లు గుగులోత్ బాలు, కర్పూరపు గోపి, చల్లాల యాకయ్య, అనుమాల వెంకటేశ్వర్లు, డాక్టర్ రంజిత్ రెడ్డి, డాక్టర్ స్వామి, అశోక్ పాల్గొన్నారు.

ప్రాణం పోస్తున్న సీఎంఆర్‌ఎఫ్

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎంఆర్ నిధులు అనారోగ్య బాధితులకు ప్రాణప్రదాయనిగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు ఎనిమిది లక్షల ఎనభై రెండు వేల ఐదు వందల రూపాయల (8,82,500) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మహబూబాబాద్ శాసన సభ్యులుబానోత్ శంకర్ నాయక్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ బిసీఎం కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, గద్దె రవి,మర్నేని వెంకన్న తేళ్ల శ్రీను, బిక్కు నాయక్, బిఆర్ ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని అందుకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో నేడు మున్సిపాలిటీ ఎదుట నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ఓ ప్రకటనలో పిలుపు నిచ్చారు.ఈసందర్భంగా జోక్ ప్రకాష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డులలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదన్నారు. డ్రైనేజీ నిర్వహణ సక్రమంగా లేక దోమలు బెడద అధికంగా ఉందన్నారు. పట్టణమంతా కంపుకొడుతుందని ప్రజలఅనేక అవస్థలు పడుతున్నారన్నారు. పారిశుధ్య సమస్యపై సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నాను జయప్రదం చేయాలని పట్టణ ప్రజలను ఆయన కోరారు.

బాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి


జెడ్పీ చైర్మన్‌కు పండిత్ జాయింట్ యాక్షన్ కమిటీ వినతి

నవతెలంగాణ-ములుగు

భాషా పండితులకు పదోన్నతులివ్వాలనీ పండిత్ జాయింట్ ఆక్షన్ కమిటీ (జాక్)పిలుపు మేరకు మొదటి రోజులో భాగంగా ఆదివారం ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్‌ని కలిసి పండిత జాయింట్ ఆక్షన్ కమిటీ (జాక్) భాషా పండితులకు కోర్టులో ఉన్నస్టేను తొలగించి ప్రస్తుత ప్రమోషన్లతోనే అవకాశం కల్పించాలని వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ స్థాయి అర్హతలు ఉన్న వాళ్ళే పనిచేయాలనే నిబంధనలు ఉన్నాయి. అర్హతలు, అనుభవం ఉండి ఉన్నత పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులతో సమానంగా నేడు తెలుగు, హిందీ, ఉర్దూ పండిట్స్ పనిచేస్తున్నారు.అయినానేటికి వాళ్ళకు పదోన్నతులు లేవనీ, భాషలు బోధించే ఉపాధ్యాయులుగా మూడు దశాబ్దాల అనుభవం అర్హతలు ఉన్నప్పటికి భాషోపాధ్యాయులకు పదోన్నతులు లేవనీ, 2017 ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పండిట్లదరిని అప్గ్రేడేషన్ చేస్తాం పదోన్నతులిస్తాం అని చెప్పి 60నెలలు దాటినాఇంకా ఎదురు చూపులే అవుతున్నాయన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలోనే భాషోపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించేటట్లుగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుచున్నామని ప్రాతినిధ్యం చేశారు. పండిత జాక్ నాయకులు కొండ్లె కృష్ణమూర్తి, జెట్టి సుభాష్, హమీద్,నర్సింహ చారి, బానోతు విజయ్, పాడ్య రవి, కందిక రాజు, వనిత, శ్రీలక్ష్మి, జన్ను శ్యాంసన్, బాలాజీ, శ్రీనివాస్ తెలుగు, హిందీ పండిట్లు హాజరై జిల్లా పరిషత్ లో ఆదివారం వినతి పత్రం అందించారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



నిత్యావసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రానికి చెందిన 1978-79ఎస్ఎస్సి బ్యాచ్ సీతారాం పురం అనాథవృద్ధ ఆశ్రమంకు ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బుక్క లక్ష్మయ్య,శ్రీరంగం నర్సయ్య, గజ్జి లక్ష్మయ్య,జేరిపోతుల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాటలను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీజేపి కార్యకర్తల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుతున్న నిధులు,వ్యక్తిగతమైన ప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటూ, రైతుల భూములను లాక్కొని ముత్తిరెడ్డి పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. కేంద్రం ఏం నిధులు ఇవ్వడంలేదని వస్తే, తన్ని తరమండని చేసిన వాఖ్యలు సిగ్గుచేటన్నారు. బెషరతుగాబీజేపి శ్రేణులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే డా రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గఅభివృద్ధికి గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) ద్వారా నిధులు మంజూరు చేసి శాఖాపరమైన తోడ్పాటు అందించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్, చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి యువత ఆదర్శంగా నిలవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సమాజానికి యువత ఆదర్శంగా నిలవాలని ముదిరాజ్ మహాసభ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, జిల్లా కార్యదర్శి, శివునిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ చైర్మన్,యూత్ వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు బూర్ల శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గోరంట్ల యాదగిరి అధ్యక్షతన 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటి వారి ఆధ్వర్యంలో గత 7 సంవత్సరాలుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తూ యువతకి ఆదర్శంగా నిలిచారనీ ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ వారిని ఆదర్శంగా తీసుకుని యువత నడవాలని,జనాభా లో అత్యధికంగా ఉన్న ముదిరాజ్‌లు అన్ని రంగాలలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, టిఆర్ఎస్వి నియోజక వర్గ ఇంచార్జీ లకావత్ చిరంజీవి, శివునిపల్లి సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నూరు వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు చిక్కుడు రమేష్, యూత్ అధ్యక్షులు కొండ వేణు, యూత్ సభ్యులు సురేష్,రాకేష్, పిట్టలఅనిల్, రాకేష్, పిట్టల రమేష్, బుర్ల తిరుపతి, బూర్ల రాజశేఖర్, నీల శివలింగం, దారం నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందించడం తోపాటు శరీరం దడత్వానికి దొహదపడుతాయని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలం వనపర్తి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిధి గా బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొమురవెల్లి మాజీ చైర్మెన్ సేవెల్లి సంపత్‌తో కలిసి విజేతగా నిలిచిన చిన్నమాడుర్ టీమ్‌కి 30,000/- రూపాయలు చెక్, ట్రోఫీనీ బహూకరించారు. వారితో ఈ కార్యక్రమంలో నియోజక వర్గం వర్క్స్ కమిటీ చైర్మన్ నాగేందర్, దిశ కమిటీ సభ్యులు భాగ్య లక్ష్మీ, సర్పంచ్ ఉంగరాల శ్రీధర్, ఎంపీటీసీ గోలి రాజి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కామిడీ రాజశేఖర్, నాయకులు ఆంజనేయులు, వంచ సుదర్శన్ రెడ్డి, టోర్నమెంట్ దాతలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జాతీయ కార్యదర్శిగా పాలడుగు భాస్కర్

గార్ల నుండి ఢిల్లీకి వెళ్లిన భాస్కర్ ప్రస్థానం



నవతెలంగాణ-గార్ల

జనవరి 18 నుండి 22వ తేదీ వరకు బెంగుళూర్‌లో జరిగిన సిఐటియు 17వ జాతీయ మహాసభలలో సిఐటియు జాతీయ కార్యదర్శిగా పాలడుగు భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహా సభలకు దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాల నుండి 1500 మంది ప్రతినిధులతో జాతీయ మహా సభలు జరగగా తెలంగాణ రాష్ట్రం నుండి మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రం ఇందిరానగర్‌కు చెందిన భాస్కర్ ఎన్నికైనారు.

మండలం నుండి ఢిల్లీకి సాగిన భాస్కర్ ఉద్యమ ప్రస్థానం...

మండల కేంద్రంలోని ఇందిరానగర్ నివాసి అయిన పాలడుగు భాస్కర్ వ్యవసాయ కార్మిక వర్గంలో పుట్టి బాల్యం నుండే కార్మిక కుటుంబాలలోనీ ఇబ్బందులు ఎదురుకొన్నారు.విద్యార్థి దశ నుండే ఖమ్మంలోని సిద్దారెడ్డి కాలేజీలో 1992-95 వరకు ఎస్ఎఫ్ఐలో పని చేస్తూ వామపక్ష భావాలను అలవర్చుకొన్నారు. గార్ల మండల ప్రజాశక్తి దిన పత్రిక విలేకరిగా పని చేసి, 1995లో పిఎసిఎస్ కో-ఆపరేటీవ్ బ్యాంక్ డైరెక్టర్‌గా, 1999లో పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికైన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శిగా, ఖమ్మం జిల్లా నాయకుడుగా బాధ్యతలు నిర్వహించారు. 2000 సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు చేపట్టి ఉద్యమ నిర్మాణంలో భాగంగా హైదరాబాద్‌కు వెళ్ళారు. 2003లో మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన సీఐటీయూ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై భవన నిర్మాణం, హమాలీ, ప్రభుత్వ ఉద్యోగుల కాంట్రాక్టు, ఓట్ సోర్సింగ్ రంగాలకు ప్రధాన భాద్యతలు చేపట్టి అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. 2007లో అఖిల భారత కౌన్సిల్ సభ్యుడిగా, 2016 ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 17 ఏండ్లుగా మున్సిపల్, పంచాయతీ, ఇతర రంగాల కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ మున్సిపల్, గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీకి లకు నాయకత్వం వహించారు.మేడ్చల్ జిల్లా చర్లపల్లి, బాలానగర్ పారిశ్రామిక కార్మికుల సమస్యలపై ఉద్యమాలు, అనేక సమ్మెలకు నాయకత్వం వహించి వేతనాల పెంపు, అగ్రిమెంట్లు సాధించడంలో పాలడుగు భాస్కర్ కీలకపాత్ర పోషించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీకి ఉపాధ్యక్షుడుగా, పీఆర్సీ సాధన పోరాటంలో ముఖ్య భూమిక పోషించారు. 2022లో షెడ్యూల్ పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు ప్రభుత్వం జీఓలను సవరించి వేతనాలు పెంచకపోవడాన్ని నిరసిస్తూ 22 రోజుల పాటు 450 కిలో మీటర్ల పాదయాత్ర చేశారు.వామపక్ష భావాలతో కార్మిక వర్గ హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలకు రూపాకల్పన చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ కార్మిక వర్గ నాయకుడిగా తన ప్రస్థానం ముందుకు సాగించారు. 2022 సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ లో మధ్యంతరంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నికైన్న భాస్కర్ డిసెంబర్ నెలలో సిద్దిపేటలో జరిగిన సీఐటీయూ రాష్ట్ర 4వ మహాసభలలో తిరిగి ఏకగ్రీవంగా రెండవ సారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన్నారు. భాస్కర్ జాతీయ కార్యదర్శి ఎన్నిక కావడం పట్ల సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సిఐటియు అనుబంధ రంగాల కార్మికులు, మండల ప్రముఖులు తదితరులు అభినందలు తెలిపారు.

సర్వేనెంబర్ 19 భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

రెవెన్యూ సర్వేనెంబర్ 19 ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం లోని పసర గ్రామంలో ఏడవ రోజు గుడిసె వాసుల సమావేశంలో తుమ్మల వెంకట్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సర్వేనెంబర్ 109 ఇది ప్రభుత్వ భూమి దీనిని కాపాడుకోవాల్సిన అవసరం పేద ప్రజలకు ఉందని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన ఈరోజుకు అనేకమంది పేదలకు కనీసం ఇండస్థలాలు లేవని మౌలిక సౌకర్యాలైన ఇండ్ల స్థలాలు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవని ప్రభుత్వ భూములలో భూస్వాములు కేసులు వేసి గత 60 సంవత్సరాలు నుండి ఈభూమిని అక్రమంగా పట్టాలుపొంది పేద రైతులని ఇబ్బంది పెడుతున్నారని గ్రామ అంగడి స్థలాన్ని కూడా ఆక్రమించి అక్రమంగా రియల్ లిస్టు వ్యాపారం చేస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా ఉంటున్నారని ప్రభుత్వ భూముల రక్షణ అంటే ఇదేనా అనిప్రశ్నించారు. ప్రభుత్వ భూములని గత 30 సంవత్సరాలు నుండి సిపిఎం పార్టీ ఆందోళన చేస్తున్న ప్రభుత్వం జూన్‌లో 2022న ఇన్చార్జి పిఓ ప్రస్తుత కలెక్టర్ ప్రభుత్వ భూమిఅని జడ్జిమెంట్ తీర్పు ఇచ్చారు. తాసిల్దార్ భూమి స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిగా సర్వే చేసి ఇప్పుడు ఈ భూమితో సంబంధం లేదని పేర్కొనడం సమంజసం కాదని వెంటనే ఈ భూమినీ ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు ప్రకటించాలని వెంకట్ రెడ్డి అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున గుడిసె వాసులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పొదిల్లా చిట్టిబాబు సిపిఎం గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు ,సీనియర్ నాయకులు అంబాల పోషాలు, సామ చంద్రారెడ్డి ,ఎండి సోహెల్ ,రాజేశ్వరి సువర్ణ ,సంజీవ, గణేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని 1978 సంవత్సర ఆరవ తరగతి నుండి 1983వ సంవత్సరం వరకు పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నట్లు పూర్వ విద్యార్థులు అయినా ప్రస్తుత ఏఎఓ చెట్ల యాకయ్య, ఉపాధ్యాయుడు అంకం రామచంద్రు, జైపాల్ రెడ్డి, కానిస్టేబుల్ జానయ్య, పిఎసిఎస్ సీఈఓ బందారపు యాదగిరి తెలిపారు. ఆదివారంమండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో 40 మంది పూర్వ విద్యార్థులు కలసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులైన ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదిక ఏర్పాటు చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.చిన్ననాటి జ్ఞాపకాల నిర్మిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామని తెలిపారు. 40 సంవత్సరాల తర్వాత ఈ పూర్వ విద్యార్థులం కలసి ఒకే వేదికను చదువుకున్న చోట ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఆనాడు బెత్తంతో కొట్టుకుంటూ గోడకుర్చీలు వేస్తూ ఎంతో కఠినంగా విద్యను చెప్పేవారని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎలా జీవితాన్ని గడిపామని గుర్తు చేసుకున్నారు. ఈరోజు సమాజ సేవ పట్ల కొంతమంది చేస్తున్నామని ఆ సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, మల్లయ్య, సుధాకర్, పూర్వ విద్యార్థులు బుచ్చిరెడ్డి, జోహార్ పాష, ఎల్లయ్య, ఉమాదేవి, లలిత, రామ తారక, కౌశ్య నాగయ్య శాస్త్రి, వేముల సంపత్, తాళ్ల మల్లయ్య పాల్గొన్నారు.

కరుణ శ్రీ ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలి

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పైడాకుల అశోక్



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కర్లపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి గారి కుమార్తె చిన్నారి కరుణశ్రీ కర్ణ నివేదన కార్యక్రమానికి సీతక్క తనయుడు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పైడాకుల అశోక్‌లు చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సూర్య, అశోకులు మాట్లాడుతూ చిన్నారి కరుణశ్రీ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. కరుణశ్రీ ఉజ్వల భవిష్యత్తు కోసం క్రాంతితో పాటు తాము కూడా అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి, మాజీ మండల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాలడుగు వెంకటకష్ణ, ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, గోపిదాసు ఏడుకొండలు, జంపాల చంద్రశేఖర్, వేల్పుగొండ ప్రకాష్, తండా కృష్ణ, కబ్బాక జగదీశ్వర్ రావు, నద్దునూరి రతన్, చింతపండు లక్ష్మీ నారాయణ, బిజ్జ కృష్ణస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

టీపీసీసీ కార్యదర్శి లింగాల జగదీష్ చందర్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా విజయం ఖాయమని టీపీసీసీ కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు డివిజన్ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య అధ్యక్షతన ఆదివారం ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 26 నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టే హాత్‌సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో జిల్లాలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర, గ్రామ గ్రామాన జెండా పండగ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రలో పార్టీ నాయకులు,అనుబంధ సంస్థల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. యాత్రలో భాగంగా ప్రతీ ఇంటికెళ్ళి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ వర్గాలకు జరిగిన లబ్ధి గురించి వివరిస్తూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించి, రాష్ట్రంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి సాధనకై పార్టీ శ్రేణులంతా సమాయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, కిసాన్ నాయకులు సింగపురం వెంకటయ్య, యూత్ నాయకులు ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, రాజయ్య, కొరుకొప్పుల మహేందర్, పద్మ ఎల్లయ్య సర్వర్, తదితరులు పాల్గొన్నారు.





కన్నెపెల్లి పై అధికారులు చిన్న చూపు

నవతెలంగాణ-తాడ్వాయి

సమ్మక్క వనదేవత కూతురైన సారలమ్మ పుట్టిన ఊరైన కన్నెపల్లి గ్రామాన్ని అధికారులు చిన్నచూపు చూస్తున్నారని భక్తులు, స్థానికులు మండిపడుతున్నారు. మినీ జాతర సరిగ్గా వారం రోజులే ఉన్నదని ఇప్పటికీ సరళమ్మ గుడిని పట్టించుకునే నాథుడే లేడని భక్తులు ఆందోళన చెందుతున్నారు. గుడికి కలర్‌లు లైట్లు ఏమీ లేకుండా వెలవెలబోయి ఉందని ఆవేదన చెందుతున్నారు. మేడారం వనదేవతల జాతర అంటేనే సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వీరందరి వనదేవతల గుడులు ఆలయాలు కలర్లతో బాగుండాలని, కానీ అధికారులు కన్నెపల్లి ఆలయాన్ని మాత్రం చిన్నచూపుచూస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు పట్టించుకోని సారలమ్మ ఆలయానికి మేడారంలోని గద్దెల ప్రాంగణంలో ఏర్పాట్లు ఏవిధంగా ఉన్నాయో, కన్నెపెల్లి సార్లమ్మ ఆలయం వద్ద కూడా అలాగే భక్తులకు సౌకర్యాలు చేపట్టాలని స్థానికులు, సందర్శకులు కోరుకుంటున్నారు.

తాడ్వాయిని సందర్శించిన కేంద్ర మంత్రి బిఎల్ వర్మ

ఘనంగా సన్మానించిన బీజేపీ శ్రేణులు



నవతెలంగాణ-తాడ్వాయి

ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి సహకార సహాయ కేంద్ర మంత్రి బిఎల్ వర్మ ఆదివారం సందర్శించారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థినులను మంచి చెడు అడిగి తెలుసుకున్నారు. మంత్రికి తాడ్వాయి బిజెపి మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి నరేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బొకే అందించి, శాల్వాలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ బిజెపి అధికారంలోకి వస్తుందని ఆకాంక్షించారు. బిజెపిశ్రేణులు సైనికుల పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుసేన్ నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, భారతీయ జనతా పార్టీ నాయకులు నగరపు రమేష్, గాజుల కృష్ణ, నరేష్, చందా మహేష్, జంగా హనుమంత రెడ్డి, మాదారి శ్రీకాంత్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి పురుషోత్తం, జీడి ప్రశాంత్, తాటి దిలీప్, గద్దల రఘు, స్వామి, పాయం నవీన్, గౌరబోయిన రాజు, ఆళ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమించిన కాంటినెంట్ వర్కర్లు



నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ముందు గత కొన్ని రోజుల నుండి సమ్మె నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంటినెంట్ వర్కర్లు ఆదివారం సమ్మెను విరమింప చేశారు. వీరి సమస్య పరిష్కారానికి ట్రైబల్ కమిషనర్ క్రిస్టియానో కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో, ఇక చేసేది ఏమీ లేక ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న కాంటినెంట్ వర్కులు సమ్మెను విరమింప చేశారు. వీరికి స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర సంఘీభావం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ భోజనం వండిపెట్టడం ద్వారా వాళ్ళు ఎంతో చదువుకొని ఉన్నతశిఖరాలను చేరుకుంటున్నారని, అందులో కాంటిజెంట్‌వర్కర్ల పాత్ర ముఖ్యమైందని, ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. లేటుగా అయినా సమస్యను గుర్తించి పరిష్కరిస్తాం అనడం సంతోషంగా ఉందని స్థానిక సర్పంచ్ సునీల్ దొర అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు హాస్టల్ వర్కర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వావిలాల రాంబాబు, నాయకులు మధు, రాజిరెడ్డి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-దేవరుప్పుల

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ లక్ష్మీ ప్రసన్న గార్ల కుమారుడు దుబ్బ అరవింద్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఆదివారం సీతారామపురం గ్రామంలో అనాథవృద్ధ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రానున్న రోజుల్లో తమ సహాయం అనాథవృద్ధ శరణాలయంకు అందజేస్తున్నామని అన్నారు.

అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ-దేవరుప్పుల

జూబ్లీహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కామారెడ్డి గూడెం యువ చైతన్య యూత్ సభ్యులు ఆదివారం కోరారు. ఫిబ్రవరి నాల్గవ తేదీన కామారెడ్డిగూడెం బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిళ్ళ అంజమ్మ యాదవ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు, కార్యదర్శి ఎల్లబోయిన గిరియాదవ్, తాళ్లపెల్లిమహేష్ గ్రామ సీనియర్ నాయకులు దుద్దుల పరుశురాములు, చింత సోమయ్య, దుద్దుల సత్తయ్య, దుర్గరాజు, గాదరి శ్రీకాంత్, తాళ్లపల్లి యాదగిరి, చింత పరుశురాములు, గుండెట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రానికి చెందిన చింత రామయ్య (75) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి అ కుటుంబానికి మండల కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్,మాజీ ఎంపీటీసీ ఉప్పుల యాదగిరి, చల్మారెడ్డి, రాజుల రమేష్, నీలారపు వెంకన్న,చింత ఇస్తారీ, చింత ఎల్లయ్య, బబ్బూరి నర్సయ్య, పల్లపు రవి, గ్రామ యాక స్వామి, యూత్ నాయకులు సోమన్న,ఉప్పుల ప్రకాష్, చింత ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగ్స్, బుక్స్, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ



నవతెలంగాణ-ములుగు

సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగాసిఆర్పిఎఫ్ 58 బెట్టాలియన్ తరపున సర్వపూర్, చిన్నగుంటూరు పల్లి, పొట్లపూర్, జగ్గన్నగూడెం గ్రామాలలోని పిల్లలకు, యువకులకు స్కూల్ బాగ్స్ బుక్స్ క్రికెట్ కిట్స్,వాలీ బాల్ కిట్స్,బాడ్మింటన్ కిట్స్ ను సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండంట్ నందలాల్ ఆదివారం ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ములుగు ఏఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ జగ్గన్న గూడెం, పొట్లపూర్, చిన్నగుంటూరు పల్లి, సర్వపూర్ కు చెందిన సుమారు 200 మంది పిల్లలు, యువకులు దీని ద్వారా లబ్ది పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మేకల రంజిత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఓంకార్ యాదవ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

లాస్య తండాలో కాంగ్రెస్ ఖాళీ

వస్త్రం తండా గ్రామపంచాయతీ సర్పంచ్ జయమాన్సింగ్



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని వస్త్రం తండా గ్రామపంచాయతీ పరిధిలోని లాస్య తండాలో కాంగ్రెస్ పార్టీకి 20 మంది రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ జయ మాన్సింగ్ ఆధ్వర్యంలో చేరినట్లు తెలిపారు. మండలంలోని వస్త్రం తండా గ్రామపంచాయతీ పరిధిలోని లాస్య తండాలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినవారికి బి ఆర్ఎస్ కండవాగప్పి బిఆర్ఎస్ పార్టీలోకి స్వాగతించే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ జయ మాన్సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహబూబాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వాస్లాం తండ గ్రామపంచాయతీని అన్ని రంగాలుగా పూర్తిస్థాయిలో అభివృద్ధి ఎమ్మెల్యే చేస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ అభివృద్ధికి జడ్పిటిసి మేకపదల శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి సహాయ సహకారాలతో ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ పంచాయతీని పూర్తిగా బీఆర్ఎస్ గ్రామంగా ఉంటుందని ఈ గ్రామాన్ని రంగాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో శంకర్ నాయక్ ను మళ్లీ గెలిపించుకొని మంత్రి స్థాయిలో చూడాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యుడు మాజీ వార్డు సభ్యుడు గుగులోతు బాలు, తండా నాయకులు గుగులోతు జగన్, గుగులోతు వాలు, గుగులోతు శ్రీరాములు, గుగులోతు లాలు, గుగులోతు నవీన్, గుగులోతు రవి, శ్రీను, గుగులోతు సుందర్, గుగులోతు శ్రీనివాస్, తండా పెద్దమనుషులు గుగులోతు బాలు, గుగులోతు బద్రుతో పాటు కొంతమంది చేరినట్లు తెలిపారు.

మానవత్వం చూపిన జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని కార్యక్రమానికి వెళ్లుతున్న జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను స్వయంగా 108 వాహనం వెకించి ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. ఆదివారం మండలంలోని నెల్లుట్ల సమీపంలో మూడు ద్విచక్ర వాహనాల ఢీకొని వాహనదారులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన వాతాల లక్ష్మీ నారాయణ, సుగుణలకు తీవ్రగాయాలయ్యాయి. కోమటి గూడెం చెందిన రాశేష్‌కాలు విరిగింది. రాజమల్లు గాయపడ్డారు.అటూగా వెళ్లుతున్న జడ్పీటీసీ వంశీధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సంపత్, జిల్లా దిశ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి మర్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు భాదితులను ఆసుపత్రికి తరలించారు.







ప్రొఫెసర్ జయశంకర్‌కు అవమానం : బిఎంఎస్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీబీజీకేఎస్ కార్యాలయం భవనానికి పేరు మార్చడం ద్వారా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయ శంకర్‌కు తీరని అవమానం జరిగిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్)భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని బిఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త, నిధులు, నియామకాల కోసం తెలంగాణ సమాజాన్ని మేలుకొలిపి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమ నేత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పేరు ఆనాడు టీబీజీకేఎస్ కార్యాలయానికి ఆయన స్మారకార్థం పేరు పెట్టుకొని కీర్తించుకోవడం జరిగిందని అన్నారు. నేడు ఆ కార్యాలయానికి కూల్చివేసి కొత్త భవనాన్ని నిర్మించి దానికి ఆయన పేరు తీసివేసి కేవలం ఒక్క ఏరియా కు బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తి పేరు పెట్టడం జయశంకర్‌కు తీరని అవమానమని, యావత్ తెలంగాణ ప్రజానికం మనోభావాలను దెబ్బతీయటమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్- టీబీజీకేఎస్ లను తరిమికొట్టడం ద్వారానే తెలంగాణకు విముక్తి, ఆచార్య జయశంకర్ ఆత్మకు శాంతి కలుగుతుందని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో రేణికుంట్ల మల్లేష్ బ్రాంచ్ కార్యదర్శి, పాంద్రాల మల్లేష్ బ్రాంచి కోశాధికారి, బోయిన వెంకటస్వామి బి.ఎం.ఎస్ అధికార ప్రతినిధి, అటుకుల రాజిరెడ్డి, బ్రాంచ్ నాయకులు బత్తుల స్వామి, తాండ్ర మొగిలి, కే. సదానందం,పిట్ సెక్రటరీలు ఎండి. యూసుఫ్, ఓరం లక్ష్మణ్ ,ఎం. దామోదర్, నాయకులు రఘుపతి రెడ్డి, ఆడేపు రాజు, కడారి శంకర్, కొప్పుల బుచ్చయ్య, మధుకర్, అన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మూరులో కార్డన్‌సెర్చ్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కమ్యునిటీ కాంటాక్ట్‌లో భాగంగా దమ్మూరులోగ్రామంలో ఆదివారం కార్డన్ సెర్చ్ఎలేమెలా ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరంఈ సందర్భంగా ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ అందరూ చట్టాలకు లోబడి ఉండి ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. గ్రామంలో కొత్త లేదా అనుమానిత వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మావోయిస్టులకు ఎలాంటి సహాయం చేయకూడదఅన్నారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం పలు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసిందని, అర్హత కలిగిన ఉద్యోగాలకు అప్లై చేసుకొని మంచి భవిష్యత్తును పొందాలని చెప్పారు. గ్రామంలో అందరూ స్నేహ పూర్వకంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్ తో పాటు సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

కీడాకారులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం భూపాలపల్లి టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గెద్దాడ రాము, రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లబెల్లి రమేష్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు బిస్కెట్లు, పంపిణీ చేశారు. భూపాలపల్లిలో గండ్ర మోహన్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్ జిల్లాల సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు విచ్చేసిన క్రీడాకారులకు స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సూచనల మేరకు గండ్ర వెంకట రమణారెడ్డి గారి సూచనల మేరకుఅసోసియేషన్ ఆధ్వర్యంలో 450 మంది క్రీడాకారులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగినదని రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండబత్తుల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్‌రావుకు ఘన సన్మానం

నవతెలంగాణ మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో ఓ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ వి. ప్రకాష్ రావును ఆదివారం తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానంగా సన్మాంచారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వరరావు, మంథిని మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బండి రాజయ్య, లింగారావు పాల్గొన్నారు.

గొంతమ్మ గుట్టను ఎకో టూరిజం గా మార్చాలి

నవ తెలంగాణ-కాటారం

ప్రతాపగిరి గొంతమ్మ గుట్టను పర్యాటక స్థలంగా మార్చాలని, లక్ష్మీదేవర శ్రీ కృష్ణ భగవాన్ కళ్యా ణ ఘట్ట ఆదివాసీ జాతరను ప్రభుత్వమే అధికారికంగా జ రిపించాలని కాటారం ఎంపీ పీ పంతకాని సమ్మయ్య డిమాండ్ చేశారు. ఆదివారం గుట్ట ను దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు .4రాష్ట్రాల నుండి తరలివచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు భోజన సౌకర్యం కల్పించగా త్రాగు నీరు, భోజన వసతులు పరిశీ లించారు. చుట్టపు చూపుగా వచ్చిపోతున్న జడ్పీ చేర్మన్లు ప్రభుత్వం నుండి నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. జాతర విజయవంతం కావడంతో ప్రతాపగిరి సర్పంచ్ లక్ష్మి, ఎంపిటిసి రవీందర్‌రావును, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.


ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం మండలంలోని జడలు పేట గ్రామ శివారు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను ఆపి పరిశీలించగా అక్రమంగా తరలిస్తున్నారని తెలపడంతో బానోతు వీరు, పట్టి కోటిలింగం పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్లు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ ఇసుకల రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహాదేవపూర్



ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ నుమండల కేంద్రంలో ఆదివారం మహాదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్ ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాబు ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల్ కార్యదర్శి కుమారి రాజు మండల నాయకులు కుమ్మరి రాజమౌళి చేకూర్తి మహేష్ చేకుర్తి రామ్ చరణ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘంలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి



టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

భూపాలపల్లి ఏరియాలో కవిత పర్యటన

ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

టీబీజీకేఎస్ (కొక్కుల తిరుపతి స్మారక భవనం) కార్యాలయ ప్రారంభం

హాజరైన మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి

నవతెలంగాణ- కోల్ బెల్ట్

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అన్ని రకాల పదవులలో యువతకు మూడింట ఒక వంతు ప్రాధాన్యత ఇవ్వాలని టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి విచ్చేసిన కవితకు స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ జాగతి నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. భూపాలపల్లికి చేరుకున్న ఆమె ముందుగా ప్రొఫెసర్ జయశంకర్,డాక్టర్‌బి.ఆర్‌అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన టిబిజికేఎస్ భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొక్కుల తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబానికి అండదండగాఉంటామని భరోసాఇచ్చారు.అనంతరం సంఘ కార్యాలయాన్ని భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, కార్యాలయ భవనానికి కొక్కుల తిరుపతి స్మారక భవనంగా నామకరణం చేశారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో టీబీజీకే ఎస్ అధ్యక్షులు ఎల్. వెంకట్రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టి వి జి కే ఎస్ తిరుపతి మరణం తీరని లోటని, వారి కుటుంబానికి డెత్ రిలీఫ్ ఫండ్ ఇప్పించాలని నాయకులను ఆదేశించారు. సింగరేణి తెలంగాణకే కాకుండా 13 రాష్ట్రాలకు బొగ్గు సరఫరా చేయడమే కాకుండా, బొగ్గు వెలికి తీతతో పాటు విద్యుత్ ఉత్పత్తిని కూడా చేస్తున్నదని 12 వేల మెగాబట్ల విద్యుత్ ఉత్పత్తి, 300 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ నేతత్వంలో టీబీజీకేస్ ఆధ్వర్యంలో 18 వేల మంది యువకులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, కోల్ ఇండియాను మించి సింగరేణిలో అనేక పథకాలను ఇవ్వడం జరుగుతుందని వివరించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మే పనిలో భాగంగా దీపమనే మంత్రిత్వ శాఖ నే పెట్టుకున్నదని ఆరోపించారు. సింగరేణి సంస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు పరం కాకుండా అడ్డుకొని తీరుతామని దానికి కార్మికుల మద్దతు కావాలని, మన సింగరేణి కార్మికులకు అందుతున్న ఫలాలు ఇతర రాష్ట్రాలలో బొగ్గు రంగ కార్మికులకు అందాలంటే మోడీని గద్దె దించాలని దానికి భారత రాష్ట్ర సమితికి మద్దతు తెలపాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా డిస్మిస్ అయిన ఉద్యోగులను యాజమాన్యంతో మాట్లాడి విధుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తామని, ఏరియాలోని కేటీకే ఓసీ-2 ఉద్యోగుల అభ్యర్థన మేరకు ట్రాన్స్‌ఫర్‌లను నిలుపుదల చేసే ప్రయత్నం, సింగరేణి దృష్టికి వెళ్తానని, ప్రమోషన్లకు 60 ఆబ్సెంట్ల విధానాన్ని తొలగించే ప్రయత్నం, కాంట్రాక్ట్ కార్మికులకు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. భూపాలపల్లి పల్లి ఏరియా హాస్పిటల్లో సిటీ స్కాన్ యంత్రాన్ని, పిల్లల డాక్టర్లను ఏర్పాటు చేయించాలని సంఘ నాయకులకు సూచించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలైన ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు 250 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీలను మంజూరు చేసిన ఘనత కెసిఆర్‌దని, ఇప్పటివరకు భూపాలపల్లికి మూడు వేల కోట్ల రూపాయలు నిధులు ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేశారని తెలిపారు.

గిరిజన శిశు సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు సింగరేణి కార్మికులు నీడ, గూడులేని విధంగా ఉండేవారని, సీఎం కెసిఆర్ సింగరేణి పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తున్నారని, లాభాలు పంచడంలో దార్శినికత చూపిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాలను పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. పేదలకష్టాలు పట్టని బిజెపి ప్రభుత్వం దేశాన్ని ఏలడం దురదృష్టం అన్నారు. అందుకుగాను కెసిఆర్ నేతత్వంలో బిఆర్ఎస్‌ను ముందుకు తీసుకెళ్లాలన్నారు. అనంతరం మాజీ శాసన సభాపతి, ఎమ్మెల్సీ మధుసూనాచారి మాట్లాడుతూ రేపటి నుండి ఏ ఎన్నిక వచ్చిన భారీ మెజారిటీతో బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించడమే తిరుపతికి ఇచ్చే ఘన నివాళి అన్నారు. భూపాలపల్లిని మారుమూల గ్రామం నుండి జిల్లా కేంద్రంగా తీర్చి దిద్దిన ఘనత కెసిఆర్ దని కొనియాడారు. సుమారు 65 ఏళ్లుగా వెనక్కి నెట్టబడిన తెలంగాణను కేవలం ఎనిమిది సంవత్సరాలలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారని అన్నారు. భూపాలపల్లి సమగ్ర అభివృద్ధికి ఇతర ప్రాంతాల కంటే ప్రత్యేక దృష్టి సారించాలని కవితను కోరారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ సింగరేణి కార్మికులకు లాభాలలో 30% వాటా ఇవ్వడం జరిగిందని, జిల్లా కేంద్రంలో కార్మికులకు క్వార్టర్ల కొరత ఉందని సీఎం దష్టికి తేగానే సీ అండ్ ఎండితో మాట్లాడి 1000 కోట్ల నిర్మాణానికి ఆదేశాలు ఇచ్చారని, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా రామగుండంలో నిర్మించే మెడికల్ కాలేజీలో కార్మికుల పిల్లలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, జిల్లాకో మెడికల్ కాలేజ్ ఇవ్వాలనే సంకల్పంతో మన జిల్లాకు మెడికల్ కాలేజీ సీఎం కేసీఆర్ మంజూరు చేయడం జరిగిందని దానిని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం చేసుకోవడం జరుగుతుందని అన్నారు. కెసిఆర్ నాయకత్వం రాష్ట్రానికే కాకుండా దేశానికి అవసరం కనుక బిఆర్ఎస్‌ను ముందుకు తీసుకెళ్లాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి, భూపాలపల్లి జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు గండ్ర జ్యోతి, టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, భూపాలపల్లి ఏరియా జిఎం బళ్లారి శ్రీనివాసరావు, భూపాలపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, నాయకులు చల్ల నారాయణరెడ్డి, స్థానిక టీబీజీకేఎస్ నాయకులు రత్నం సమ్మిరెడ్డి, బడితల సమ్మయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, దేవరకొండ మధు తదితరులు పాల్గొన్నారు.

గొంతమ్మగుట్ట జాతర ఒక అద్భుతం

బీసీలు ఎస్టీలు జరుపుకునే ఏకైక జాతర - కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా పేరు ప్రఖ్యాతులు

జాతర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటాం : జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలాల మండలం ప్రతాపగిరి గొంతెమ్మ గుట్ట జాతర మహా అద్భుతమని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండలం ప్రతాపగిరి గ్రామంలోప్రతాపగిరి గొంతమ్మ గుట్ట మీద ఆదివారం జరిగిన లక్ష్మీ-కృష్ణుని వివాహ మహొత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ జిల్లా యువనాయకులు జక్కు రాకేష్. ఈ కార్యక్రమంలో కాటారం మహాదేవపూర్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ గారు మాట్లాడుతూ ప్రతాపగిరి గొంతెమ్మ గుట్ట అమ్మవారిని ఈ ప్రాంతంలో లక్ష్మీదేవరగా పూజిస్తారని, అదే విధంగా శ్రీ కష్ణుడికి పూజలు చేస్తారన్నారు. ఎక్కడా లేని విధంగా ఈ ప్రాంతంలో బీసీలు, ఎస్టీలు కలిసి జరుపుకునే ఏకైక జాతర ఇదేనన్నారు. ఎస్టీ సామాజికవర్గంలోని నాయకపోడు, బీసీ సామాజిక వర్గంలోని యాదవులు కలిసి ఈ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటారని ఆయన వివరించారు. ఈ జాతరకు రెండు జిల్లాలతో పాటు మహరాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఇటు అమ్మవారిని, అటు శ్రీ కష్ణుడిని దర్శించుకుంటారని ఆయన తెలిపారు. అయితే కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరు ప్రఖ్యాతలు ఉండటంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నా రని ఆయన అన్నారు. గుట్టపై జాతర జరుగడంతో భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌లు జాగ్రత్త చర్యలు చేపట్టారని, అలాగే పోలీసులు సైతం బారీ బందోబస్తు ఏర్పాటు చేసిన రక్షణ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అయితే ఈ జాతర అంగరంగ వైభవంగా జరుపుకోవడంలో కొన్ని సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా ఫారెస్టు సమస్యను అధిగమించేలా కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో జాతర అభివృద్ధి కోసం ప్రణాళికలు, మ్యాప్‌ను రెడీ చేసుకుని ప్రభుత్వ పరంగా సహయ సహకారాలు అందేలా కృషి చేస్తానని ఆయన హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామీళ్ళ కిరణ్ యూత్ డివిజన్ బుసెల్లి రాజు సోషల్ మీడియా ఇంచార్జి వంగల రాజేంద్ర చారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగొ ర్ల వెంకట స్వామి, మహదేవ్ పూర్ సింగిల్ విండో చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు, అంకారి ప్రకాష్, దబ్బెట రాజేష్, గట్టు రమేష్, మహిళ సీనియర్ నాయకురాలు కుంభం పద్మ రెడ్డి రత్న సౌజన్య రెడ్డి, శ్రీలక్ష్మి చౌదరి, నాయకులు చకినల రాజయ్య రమేష్ బీరెల్లి రజినికుమర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.





జాతరలో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు

నవతెలంగాణ మహదేవ్‌పూర్

యాదవ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీ దేవరకు, శ్రీకృష్ణుని కళ్యాణానికి పట్టు వస్త్రాలు, కల్యాణానికి సంబంధించిన వస్తువులు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే లక్ష్మీ దేవర్లకు వస్త్రాలను అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో సమర్పించారు. సందర్భంగా సంపత్ యాదవ్ మాట్లాడుతూ చరిత్ర ఆనవాళ్లు ఉన్న ప్రదేశం కావున ప్రభుత్వం ఈ జాతరకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గడ్డం కొమరయ్య, గడ్డం చంద్రయ్య గడవేని దేవేందర్, జక్కుల రాజయ్య, అజయ్, ఐలయ్య, రాజేందర్ యాదవులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-కాటారం

సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కును మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన సూరం లక్ష్మి కి రు. 2,25,000 రూపాయల చెక్కును అందజేశారు. దామరకుంట గ్రామానికి చెందిన సూరం లక్ష్మి కిడ్నీ సంబంధిత సమస్యతో హాస్పిటల్లో చేరీ ఆపరేషన్ చేయించుకున్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని ఎన్ఎస్‌యుఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి శివ సాయి కృష్ణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు లక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేమునురి ప్రభాకర్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి శివ సాయి కృష్ణ పాల్గొన్నారు.

అటవీ అధికారులకు నెమలి అప్పగింత

నవతెలంగాణ-చిట్యాల

ఫారెస్ట్ అధికారులకు నెమలిని అప్పగించిన జడ్పిటిసి గొర్రె సాగర్ ఆదివారం మండలంలోని వరికోల్ పల్లి శివారులో నిస్సాయక స్థితిలో ఉన్న జాతీయ పక్షి నెమలి గోలి నాగరాజు అనే రైతు కంటపడింది. గమనించిన రైతు, స్థానిక సర్పంచి సాంబయ్యలు కలసి జడ్పిటిసి గొర్రె సాగర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అటవీ శాఖ అధికారులకు ఫోన్ చేసి నైన్పాక గ్రామానికి పిలిపించి నెమలిని అప్పగించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

నవతెలంగాణ-చిట్యాల

విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది మతుడి భార్య గాజ లావణ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన గాజ రమేష్(35) ఆదివారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు చేనుకు నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. చేనుకు నీరు పెట్టడం కోసం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఫీజు సరి చేస్తున్న క్రమంలో విద్యుత్ ప్రసారం జరగడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న మృతుడు భార్య గ్రామస్తులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకునేసరికి రమేష్ మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు తల్లి అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతిచెందగా ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. శ్రీధర్‌బాబుతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రకాశ్ రెడ్డిపార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, జెడ్పీటీసీ గుడాలఅరుణశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గణపేశ్వరాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఆదివారం ఎంఎల్‌సి, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,మంత్రి సత్యవతి రాథోడ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎంఎల్ సి సిరికొండ మధుసూదనాచారి, జడ్పీ చైర్ పర్సన్ లు గండ్ర జ్యోతి, జక్కు శ్రీహర్షిణి, జాగృతి రాష్ట్ర అధ్యక్షులు విజయ్, జిల్లా అధ్యక్షురాలు వాంకుడోత్ జ్యోతి సూర్యదేవర కార్తీక్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ కవిత రాకతో గణపురం మండల నాయకులు ప్రధాన రహదారిపై స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నారగాని దేవేందర్‌గౌడ్,పొట్ల నగేష్, నడిపల్లి మధుసూదన్ రావు, ఎంపీటీసీ మోటపోతులు శివశంకర్ గౌడ్, మంద అశోక్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీనరసింహారావు. ఉప సర్పంచ్ పోతర్ల అశోక్, నాయకులు తాళ్లపల్లి భాస్కరరావు, గుర్రం తిరుపతి గౌడ్. పొతర్ల మల్లికార్జున్, బైరగాని కుమారస్వామి, రత్నం రవి, దౌడు రమేష్, గంగాధర్ రావు, వడ్లకొండ నారాయణ గౌడ్, కరుణాకర్ రెడ్డి, బోయిని సాంబయ్య పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న ప్రభుత్వం..

పోలీసుల కుట్రపూరిత అరెస్టులు సరికాదు..

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి



ఆదివారం ఎమ్మెల్సీ కవిత భూపాలపల్లి పర్యటన నేపథ్యంలో..., శనివారం రాత్రి నుండి నియోజకవర్గంలోని అన్ని మండలాలు,గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులను, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులను ముందస్తుగా పోలీసులు కుట్రపూరితంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం సిగ్గుచేటని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం రాత్రి నుండే కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను దౌర్జన్యంగా ఇళ్లల్లోకి చొరబడి నిద్రిస్తున్న వారిని మరీ, అదుపులోకి తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను నొక్కి పెట్టడం సరికాదన్నారు. ప్రజలు చైతన్య వంతులని, ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిశితంగా గమనిస్తున్నారని అన్నారు.రానున్న రోజుల్లో టీఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదని హెచ్చరించారు.ఇలాంటి ఘటనలు తిరిగే పనులతో కాకుండా పోలీసులు చూడాలని సూచించారు.

క్రికెట్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ- చిట్యాల

మండల కేంద్రంలోని క్రికెట్ క్రీడాకారులకు బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ క్రీడా దుస్తులను అందజేశారు.ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి ఆదేశాల మేరకు క్రికెట్ దుస్తులను క్రీడాకారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల ఎన్నో అవ కాశాలు సాధించవచ్చు అన్నారు. గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణిస్తూ గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయి వరకు ఎదిగేందుకు క్రీడారంగం ఎంతో ఉపయోగపడుతుందన్నారు ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు క్రీడాకారులు గుండా మణికుమార్ నేపాలి రాజేష్ వేల్పుల రాజ్ కుమార్ మాటూరి లవన్ బాబు బండి రాజు వెంకటేష్ రాహుల్ కుషన్ బాబు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేసిన జెడ్పిటిసిలు



నవతెలంగాణ-చిట్యాల

క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన క్రీడాకారులకు ఆదివారం బహుమతులు అందజేసిన చిట్యాల, టేకుమట్ల జడ్పిటిసిలు గొర్రె సాగర్, పులి తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామిడీ రత్నాకర్ రెడ్డి, మండలంలోని జడలపేట గ్రామంలో మాజీ సర్పంచ్ కీశే నల్ల సమ్మి రెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటులో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు భాహుమతులు నగతూ, షీల్డు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందేసిస్తాయని క్రీడ వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంచుకొని మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఓడినవారు కంగిపోకుండా మరో అవకాశం కోసం ఎదురుచూసి విజయం సాధించాలని అన్నారు ఎంపీటీసీ బొమ్మన పెల్లి వనమ్మ సమ్మిరెడ్డీ చిట్యాల ఎంపీటీసీ పద్మ నరేందర్ నల్ల నల్ల దేవేందర్ రెడ్డి ఉపసర్పంచ్ బండారి శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ పాకల వనమ్మా వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని ఇబ్రహీం పల్లె గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ మంతెన శ్రీధర్ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బట్టు విజయకుమార్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవడం కోసం గ్రామ గ్రామాన మాదిగ యువత మరో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.ఎమ్మార్పీఎస్ ఇబ్రహీం పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులుగా మంతెన రాకేష్, ప్రధాన కార్యదర్శిగా తాండ్ర సాజన్, కార్యదర్శిగా కొలుగురి సంతోష్, అధికార ప్రతినిధిగా మంతెన ఆకాష్, ఉపాధ్యక్షులుగా కోలుగురి రాజు, వెంకటేష్, సముక్త కార్యదర్శిగా, రాజేందర్ ఎన్నికయ్యారు.

ఎమ్మెల్సీ వర్సెస్ ఎమ్మెల్యే గండ్ర

నినాదాలతో బయటపడ్డ విభేదాలు



నవతెలంగాణ-గణపురం

బిఆర్ఎస్ పార్టీలో విభేదాలు మొదలయ్యాయి. ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి వర్సెస్ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మధ్య నెలకొన్న విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండల కేంద్రం చేరుకోవడంతో ఒక్కసారిగా కార్యకర్తలు సిరికొండ జిందాబాద్ అంటూ నినాదాలు చేయడంతో ఇద్దరి మధ్య ఉన్న విభేదాలు బయటపడ్డాయి. రామప్ప దేవాలయాన్ని సందర్శించుకుని గణపురం మండల కేంద్రానికి కల్వకుంట్ల కవిత వచ్చే సమయంలో అప్పటికే ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి దాదాపు 30 కాన్వాయ్ లతో మండల కేంద్రానికి చేరుకున్నారు. దాదాపు గంటసేపు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఓ పక్క ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వర్గీయులు మరోపక్క మధుసూదనా చారి వర్గీయులు. కల్వకుంట్ల కవితకు బోకే ఇచ్చేందుకు రోడ్డుపై నిలబడ్డారు. అప్పటికే ఎమ్మెల్యే తనయుడు గండ్ర గౌతమ్ రెడ్డి చేరుకోవడంతో గండ్ర వర్గంలో ఉత్సాహం నెలకొంది. కొద్దిసేపటికి కల్వకుంట్ల కవిత కాన్వాయ్ వచ్చి స్పీకర్ మధుసూదనాచారి ముందు ఆగడంతో స్పీకర్ వర్గీయులు జై సిరికొండ అంటూ నినాదాలు చేశారు. రమణారెడ్డి వర్గీయులు కూడా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి. వరంగల్ రూరల్ జడ్పీ చైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు. గండ్ర జ్యోతి ఎమ్మెల్సీ కవిత వెంట ఉన్నారు. దీంతో కల్వకుంట్ల కవిత తన వాహనంలో గణపేశ్వరాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి వెళ్లిపోయారు. మండలంలో మధుసూదనా చారి వర్గీయులు ఎమ్మెల్యే గండ్ర వర్గీయులు ఎడమొహం పెడమేహంతో ఉన్నారు. ఏది ఏమైనా మండలంలో వర్గ విభేదాలతో బిఆర్ఎస్ పార్టీ కి కష్టకాలంగా మారనుంది.

హలో కారొబార్... ఛలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

హలొ కారొబార్ చలో హైదరాబాద్ కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పంచాయతీ కారొబార్ లు, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సఘము రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ కోరారు.ఆదివారం మండల కేంద్రము ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు సోమవారం ప్యాట్నీ సెంటర్ సికింద్రాబాద్ లోని హరిహారా కళాభవన్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా గ్రామపంచాయతీ కారొబార్ అండ్ బిల్ కలెక్టర్స్ ఉద్యోగుల సంఘము 2023 క్యాలెండర్ ఆవిష్కరణ జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని, అన్ని మండలాల్లోని, అన్ని గ్రామాల పంచాయతీ కారొబార్లు అండ్ బిల్ కలెక్టర్స్ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంటా రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జీ తోట సాగర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు భాజా పాషా, జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీదర్, ప్రధాన కార్యదర్శి శశి కుమార్, ప్రచార కార్యదర్శి తోలుకునూరి అశోక్ ఉన్నారు.

డిసీసీ కథ కంచికి చేరేనా...?!

జిల్లా అధ్యక్ష పీఠం కోసం
జంగా రాఘవరెడ్డి - కొమ్మూరి ప్రతాప్ రెడ్డి
పోటా పోటీ... కార్యకర్తల్లో అయోమయం..?

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా అధ్యక్ష పదవి కోసం కాంగ్రెస్ పార్టీలోని ఇరువురు నేతలు నువ్వా..? నేనా..? అంటూ పోటీకి దిగుతున్నారు. అధిష్టానం వద్ద ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఇరువురు నాయకులకు కూడా పీసీసీలో రాష్ట్రస్థాయి నేతలు తమ తమ మద్దతునిస్తున్నారు. ప్రస్తుత డిసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డికి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి టీపీసీసీ మాజీ అధ్యక్షులు ఉత్తంకుమార్ రెడ్డి మద్దతిస్తు న్నట్లుగా ప్రచారం జరుగుతుంది. రెండు రోజులక్రితం కొమ్మూరి ప్రతాపరెడ్డికి సైతం ప్రస్తుత భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మద్దతుగా నిలిచిన విషయం తెలిసిందే. కొమ్మూరి ప్రతాపరెడ్డిని తన వెంట తీసుకెళ్లి ఆయన నేరుగా ఎఐసిసి రాష్ట్ర పరిశీలకులు ఠాక్రెను కలిసి పరిచయం చేశారు.కాగా ఈ నేతలను మాజీ మంత్రి,టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాలలక్ష్మయ్య వ్యతిరేకిస్తున్నారు. ఆయన జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుండి వెనకబడిన తరగతుల, షెడ్యూల్ కులాల, షెడ్యూలుతెగలకు చెందిన సీనియర్ నాయకుల పేర్లను సూచిస్తున్నట్లు తెలిసింది.

అధిష్టానానికి తలనొప్పి...

జనగామ జిల్లా అధ్యక్ష పదవి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ముగ్గురు నేతలు మూడు వర్గాలుగా విడిపోయిన విషయం అందరికీ తెలిసిందే. ముగ్గురు నేతలు కూడా రాజకీయంగా ఉద్దండులే. పొన్నాల లక్ష్మయ్య జనగామ నుండి 8 సార్లు పోటీ చేసి 4 సార్లు గెలుపొంది, మూడు పర్యాయాలు మంత్రిగా పని చేసిన అనుభవంతో పాటు టీపీసీసీ అధ్యక్షులుగా పనిచేసి అపారమైన అనుభవాన్ని గడించారు. టిపిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి 2 పర్యాయాలు చేర్యాల శాసనసభ్యులుగా గెలుపొంది రాష్ట్ర నేతగా పేరుపొందారు. మరో నేత జంగా రాఘవరెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎదిగిన నాయకునిగా పేరుగడించారు. గతంలో జంగా సైతం పాలకుర్తి నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా పోటీపడిన అనుభవం ఉన్నది. ఈ ముగ్గురు రాజకీయంగా తలపడిన వారే. వారిని ఒకే తాటి పై తీసుకువచ్చే నాయకత్వం అధిష్టానం వద్ద కరువైంది. ముగ్గురు నేతలు కూడా ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు అధిష్టానానికి ఆధారాలతో ఫిర్యాదులు చేస్తున్నారు. ఇలా సందర్భం,సమయం దొరికినప్పుడల్లా ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఫిర్యాదులు చేస్తున్నందున అధిష్టానానికి జనగామ డిసిసి తలనొప్పిగా మారిందని కార్యకర్తలు చెప్తున్నారు.

వరుసగా ఒకరిపై మరొకరు...

జనగామ జిల్లా కాంగ్రెస్‌లో ఉన్న ముగ్గురు నాయకులు వరుసగా ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ ఉండడం కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తుంది. వారం క్రితం ప్రస్తుత డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ను విమర్శిస్తూ ఒక కార్యకర్తతో మాట్లాడినట్లుగా ఆడియో రికార్డింగ్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మంత్రిగా ఉన్న సమయంలో కోట్ల రూపాయలను తాను ఇప్పించినట్లు, పొన్నాల లక్ష్మయ్య సొంత గ్రామం రఘునాథపల్లి మండలం ఖిలేషాపూర్ గ్రామానికి కూడా తానే రోడ్డును మంజూరు చేసినట్లుగా ఆ ఆడియో రికార్డింగ్‌లో జంగా ఆరోపించారు. ఈ విషయం సద్దుమణుగక ముందే మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రస్తుత ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి పిసిసి పరిశీలకులు ఠాక్రెను కలిసి జనగామ డిసిసి పదవి తనకే ఇవ్వాలని కోరారు. గాంధీ భవన్ పవన్ వైపు కన్నెత్తి కూడా చూడనని గతంలో ప్రతిజ్ఞ చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతాపరెడ్డి కోసం పీసీసీకి వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కూడా మద్దతిస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. జంగా రాఘవరెడ్డి కొమ్మూరు ప్రతాపరెడ్డి ఇరువురికి కూడా డిసిసి పదవి ఇవ్వద్దని జిల్లాకు చెందిన సీనియర్ నాయకుల పేర్లను పొన్నాల లక్ష్మయ్య సూచిస్తున్నారు.

తెలంగాణలో జిల్లా అధ్యక్ష పదవులను నింపే సమయాల్లో కాంగ్రెస్ అధిష్టానానికి ఎక్కడా పేచీ రాలేదు. కానీ జనగామ విషయంలో అంతు పట్టని..? అర్థం కాని..? పోటీ నెలకొంది. డిసిసి పదవితో పాటు జనగామ టికెట్ తనకి కావాలని జంగా రాఘవరెడ్డి పట్టు పడుతున్నారు. మొదటినుండి పార్టీలో సీనియర్ నాయకునిగా కార్యకర్తల్లో గుర్తింపు ఉందని ఆయన భావిస్తున్నారు. ప్రస్తుత ఎంపీ మద్దతుతో పాటు పిసిసి అధ్యక్షుని మద్దతు కూడా తనకే ఉందనే ధీమాలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఉన్నారు. జిల్లాలోని జనగామ నియోజకవర్గం భువనగిరి పార్లమెంటు పరిధిలో ఉంటుంది కాబట్టి డిసిసి విషయంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. పార్టీలో సీనియర్ నాయకునిగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్న ఏఐసీసీ సభ్యులు కూడా అయిన తన అనుమతి లేకుండా అధిష్టానం జిల్లా అధ్యక్ష పదవిని భర్తీ చేస్తుందా..? అన్న పట్టుదలతో పొన్నాల లక్ష్మయ్య ముందుకు సాగుతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి కథ ఎప్పుడు కంచికి చేరుతుందోనని కార్యకర్తలు,కిందిస్థాయి పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా చర్చించుకుంటున్నాయి.



కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ అవిష్కరణ

ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్‌ను మానుకోటలో ఆదివారం కేజీకేఎస్ కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ఆవిష్కరించారు. యమగాన వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేకపోతుల రమణ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉపాధి కలిగే చర్యలు చేపట్టాలని, వృత్తిలో ప్రమాదాలు జరగకుండా, మరణాలు సంభవించకుండా చూడాలని కోరారు. అందుకు ఆధునిక పరికరాలు ఇవ్వాలని, మారుతున్న పరిస్థితుల కనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకురావాలని అన్నారు. 2021-22 బడ్జెట్లో కేటాయించిన డబ్బులు టాడి కార్పొరేషన్‌కు ఇవ్వాలని, సేఫ్టీ మోకు, ద్విచక్ర వాహనాలు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. నీరాకు కల్లుకు తేడా తెలియని బ్రాహ్మణ సంఘాలు వేదామృతం పేరు పై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. విదేశీ, బహుళ జాతి, కార్పొరేట్ సంస్థలు ఉత్పత్తి చేస్తున్న లిక్కర్, శీతల పానీయాలు థమ్సప్, కొక్కొకొలా లాంటి ఆరోగ్యానికి హాని కలిగించే వాటిని తాగమంటున్నారు అని, వాటికి ఎలాంటి పేర్లు పెట్టినా అభ్యంతరం తెలపని వీరు ప్రకృతి పానీయం, ఎన్నో పోషక విలువలు కలిగి ఆరోగ్యానికి మంచిదైన స్వదేశీ నీరాకు వేదామృతం అని పేరు పెడితే ఆ పేరు వద్దని రాద్ధాంతం చేస్తున్నారు అని విమర్శించారు. మా గీత కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వీరిని అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఇలాంటి వ్యవహారాలు చేస్తే మా గౌడ, గీత కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జనగామ జిల్లాలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, 560 జీవో ప్రకారం చెట్లు పెంపకానికి ప్రభుత్వ భూమి ఇవ్వాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో బబ్బురి ఉప్పలయ్య పానుగంటి వీరస్వామి మహబూబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుదే వెంకన్న బొమ్మెర శ్రీకాంత్ దొనికేని రామన్న తండ రాములు మేకపోతుల అంజయ్య శీలం సత్యనారాయణ లింగన్న కొత్త అంతయ్య సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గంద సిరి శ్రీనివాస్ సోషల్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు మొగుళ్ల యాకన్న, గండి వెంకట్ నారాయణ, మేడి ఉపేందర్, గాదే నాగేశ్వరరావు, దోమ్మటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సంఘం రాష్ట్ర నాయకుడు నూకల నరేష్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రెడ్ల సామాజికవర్గ సంక్షేమం కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆల్ ఇండియా కాకతీయ ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల నరేష్ రెడ్డి తెలిపారు.ఆదివారం మండలంలోని నాంచారి మడూరు గ్రామ శివారు రెడ్డి ఫంక్షన్ హాల్ లో రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ11వవార్షిక సమావేశం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు ఎడ్ల బ్రహ్మానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి ముద్దం విక్రమ్ రెడ్డిల నిర్వహణలో చేపట్టిన వార్షిక సమావేశంలో నూకల నరేష్ రెడ్డి కీలకోపన్యాసం చేశారు. 2018 ఎన్నికల హామీ మేరకు సీఎం కేసీఆర్ రూపాయలు 2 వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. రెడ్లకు రూపాయలు 5లక్షల బీమా సౌకర్యం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని, రాజేంద్రనగర్ సమీపంలోని బుద్వేల్‌లో రెడ్డి హాస్టల్ నిర్మాణానికి 15 ఎకరాలు, రూ.10 కోట్లు కేటాయింపు, నారాయణగూడలో 1350గజాల స్థలం ఇవ్వడంపై సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి కులస్తుల బలోపేతానికి సమిష్టిగా పని చేయాలని కోరారు. రెడ్డి సామాజిక వర్గంలో అనేకమంది వెనుకబడి ఉన్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఎంచుకొని బంగారు పంటలు పండిస్తున్న రెడ్డి సామాజిక రైతుల ప్రయోజనార్థం వ్యవసాయాన్ని ఉపాధి హామీకి అనుసంధానం చేయాలని కోరారు. 50 సంవత్సరాలు పైబడిన రైతులకు పింఛన్ అందించాలని, అన్ని వర్గాల మాదిరిగానే పేద రెడ్డి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లు అందించాలని కోరారు.రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టం గారి మాధవరెడ్డి మాట్లాడుతూ రెడ్డిలందరూ ఐక్యంగా ఉండి సమస్యల సాధనకు కలిసి పోరాడాలన్నారు. పేదవారికి సహాయం చేసేగుణం రెడ్డిలలో ఎక్కువగా ఉంటుందని దీనికొనసాగించి ప్రజల మన్నన పొందాలన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చినహామీ మేరకు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద రెడ్డిలను ఆదుకోవాలన్నారు. మే 21వ తేదీన తొర్రూరులో జరిగే రెడ్డి గర్జనసభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, కోశాధికారి కొండం నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు కేతిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, కందాడి అశోక్ రెడ్డి,కార్యదర్శి యలక రఘునాథ రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.



గంగా యాదవ్ యూత్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

శ్రీ గంగా యాదవ యూత్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ 2023 ని ఆదివారం మానుకోటలోని రామచంద్రపురంలో శ్రీకష్ణ కమిటీ హాల్‌లో 14 వ వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం టౌన్ అధ్యక్షుడు కుమార్ గౌరవ సలహాదారుడు నేతుల వెంకన్న ఆవిష్కరించారు. సందర్భంగా శ్రీ గంగా యాదవ్ యూత్ కార్యదర్శి రాకేష్ మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. రాజకీయంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమైనదని గొల్ల కురుములు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ గంగా యాదవ్ యూత్ కోశాధికారి భూతం మహేష్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెరుగు వేణు,ఎర్రబెల్లి రాజేష్, పెరుగు శ్రీయాన్ యాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా రాములు

నవతెలంగాణ-గార్ల



సిఐటియు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వంగూరి రాములు ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 18-22 వరకు బెంగుళూరు నగరంలో జరిగిన సిఐటియు 17వ జాతీయ మహాసభలలో వంగూరి రాములును జనరల్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.పినిరెడ్డిగూడెం గ్రామంలోని మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన రాములు డివైఎఫ్ ఐ ఇల్లందు డివిజన్ నాయకులు గా, ఉమ్మడి ఖమ్మం జిల్లా సిఐటియు జిల్లా నాయకులుగా,సిఐటియు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు.రాములు ప్రస్తుతం సిఐటియు రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.మారుమూల గ్రామంలో పుట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల మండల సిఐటియు కన్వీనర్ కందునూరి శ్రీనివాస్,సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలు నాయకులు అభినందనలు తెలిపారు.

సామాజిక ముస్లిం న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ ఉస్మాన్

నవతెలంగాణ-ములుగు



జిల్లా కేంద్రంలో ముస్లిం గౌరవ అధ్యక్షులు ఎంఎ మునీర్ ఖాన్ అధ్వర్యంలో ఆదివారం సామాజిక ముస్లిం న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు గా మహమ్మద్ ఉస్మాన్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ జిల్లాలో ముస్లిం సామాజిక వర్గం ఎదురుకొంటున్న సమస్యలు ప్రభుత్వం నుండి ముస్లింలకు రావలసిన రాజకీయ ఆర్థిక వాటా కొరకు ముస్లిం సామాజిక ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేసి వారి ఐక్యత హక్కులకోసం రాజకీయ వాటాకోసం అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేసి ముస్లిములు బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. నాపై ఈ నమ్మకం తో బాధ్యత పెట్టిన మునీర్ ఖాన్ కు సామాజిక న్యాయ వేదిక ములుగు నియోజక వర్గం అధ్యక్షులు పోరిక సామల్నాయిక్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్‌లకు ధన్యాదములు తెలిపారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన దండుగుల మల్లయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ జాగతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తాడ్వాయి మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య, ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి టిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప (పాలంపేట) సందర్శనకు వచ్చిన ఎమ్మెల్సీ కవితను, మంత్రి సత్యవతి రాథోడ్‌లకు కలిసి పుష్పగుచ్చం అందించి, అభినందనలు తెలిపారు.

